VISALAANDHRA VIJAYAWADA Phone No. 376

విశాలాంధ్ర

4 పేజీలు 6 నయాపైసలు రిజిస్టరు నెం. 193

సంపుటి 8] విజయవాడ • ఏప్రిల్ 22 1959 • బుధవారం [సంచిక 13

700252
22.4.59

ఇరాక్‌లో తిరుగుబాటుకు నాజర్ ప్రోత్సాహం

ఇరాక్ న్యాయస్థానాధ్యక్షుని విమర్శ

బాగ్దాద్, ఏప్రిల్ 20

ఇరాక్‌లో తిరుగుబాటుకు అధ్యక్షుడు నాజర్ ప్రోత్సాహమిస్తున్నాడని, మోసుల్ తిరుగుబాటును బలపర్చిన కొంతమంది సైనికోద్యోగులను విచారణ జరుపుతున్న సైనిక న్యాయస్థానం అధ్యక్షుడు ఫాజెల్ జమాలీ నేడు విమర్శించారు.

హరిజన నాయకుడు శ్రీ ఎస్ నాగప్ప నిరాహారదీక్ష

అత్యంతపురలో దేవాలయం ముందు

కర్నూలు, ఏప్రిల్ 21

ఇక్కడకు 40 మైళ్ళ దూరంలో వున్న అత్యంతపురంలోని కన్యకాపరమేశ్వరి దేవాలయంలో హరిజనుల ప్రవేశానికి అభ్యంతరం తెలిపినందుకు నిరసనగా ప్రముఖ హరిజన నాయకుడు శ్రీ యస్. నాగప్పగారు ఏప్రిల్ 18 వ తేదీనుండి ఆ దేవాలయంఎదుట నిరాహార దీక్షను కొనసాగించుచున్నారు.

శ్రీ నాగప్పగారు పూర్వం భారత రాజ్యాంగసభ సభ్యులుగా పనిచేశారు.

బొంబాయి సాంకేతిక విద్యాలయానికి సోవియట్ సహాయం

30 లక్షల రూబుల్సు విలువగల పరికరాలు బహూమతిగా యివ్వ నిర్ణయం

50 మంది భారతీయ నిపుణులకు తమ దేశంలో స్వంత ఖర్చుతో శిక్షణ యివ్వడానికి సమ్మతి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 21

భారత-సోవియట్ దేశాల మధ్య ఇటీవల జరిగిన ఒడంబడిక క్రింద 1959-60 సంవత్సరాల్లో బొంబాయిలోని భారతీయ సాంకేతిక విద్యాలయానికి 30 లక్షల రూబుల్సు విలువగల యంత్ర పరికరాలను తన బహుమతిగా సోవియట్ యూనియన్ ఇవ్వ నిశ్చయించిందని నేడు లోక్‌సభలో శాస్త్ర పరిశోధనా, సాంస్కృతిక వ్యవహారాల మంత్రి శ్రీ హుమాయూన్ కబీర్ ప్రకటించారు.

భారత - సోవియట్ దేశాల మధ్య జరిగిన ఒడంబడిక వివరాలను తెలియజేయ వలసిందిగా కోరుతూ శ్రీ ఆర్. వి. స్వామి, మరి కొంతమంది సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తూ మంత్రి కబీర్ ఈ విషయాన్ని తెలిపారు.

తమ స్వంత ఖర్చుతో సోవియట్ విద్యాలయాల్లో 50 మంది భారతీయ నిపుణులకు శిక్షణ యివ్వడానికి కూడా సోవియట్ యూనియన్ అంగీకరించిందని మంత్రి చెప్పారు.

సోవియట్ ఉన్నతవిద్యాలయాల్లో వినియోగించే పాఠ్య గ్రంథాలను [illegible] భారతదేశంలో ఆ తరువాత వాటిని ప్రచురించడానికి కూడా ఏర్పాట్లు జరుగుతున్నాయనికూడా శ్రీహుమాయూన్ కబీర్ తెలిపారు.

పండిత పంత్ అస్వస్థత

కొద్దిపాటి గుండెజబ్బు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 21

దేశ వ్యవహారాల మంత్రి పండిత పంత్‌కు స్వల్పంగా కొద్దిపాటి గుండె జబ్బు రావడంతో ఆయనను ఇక్కడ కెపిటల్ నర్సింగ్ హోమ్‌లో చేర్చారు.

ఆయనను పరీక్షచేసిన డాక్టర్లు, గుండె జబ్బుల నిపుణులైన డాక్టర్ పి. యల్. ధండాతోసహా అందరూ పూర్తిగా విశ్రాంతి తీసుకోవాలని ఆయనకు సలహా యిచ్చారు.

నేడు ముగ్గురు డాక్టర్లు పండితపంత్ ఆరోగ్యాన్ని గురించి ఒక ప్రకటన చేస్తూ ఆయన విషయమై ఆందోళన చెందవలసిన అవసరంలేదని తెలిపారు.

ఈనెల 9 వ తేదీ గుండెజబ్బుతో బాధపడుతున్నట్టు పండిత పంత్ చెప్పారు. తరువాత ఆయన వాంతి చేసుకున్నారు. వెంటనే డాక్టర్లను పిలిపించి పరీక్ష చేయించారు. డాక్టర్లు ఆయనను నర్సింగ్ హోమ్‌లో చేర్పించారు.

ఈ వార్త తెలియగానే ప్రధాని నెహ్రూ పండితపంత్ ఇంటికి వెళ్ళి ఆయన ఆరోగ్యాన్ని గురించి పరామర్శ చేశారు.

యు. పి. ఉపఎన్నికలో కాంగ్రెస్ ఓటమి

మీరట్, ఏప్రిల్ 20

ఉత్తరప్రదేశ్ శాసనసభకు మీరట్‌లోని బరంట్ నియోజకవర్గం నుండి జరిగిన ఉపఎన్నికలో ఆచార్య దీపంకర్ అనే స్వతంత్ర అభ్యర్థి హరిభూషణ్ సింగ్ అనే కాంగ్రెసు అభ్యర్థిని ఓడించారు.

ఆచార్య దీపంకర్‌కి 31,848 ఓట్లు, హరిభూషణ్ సింగ్‌కి 21,596 ఓట్లు వచ్చాయి.

క్రిందటి ఎన్నికల్లోకూడా ఆచార్య దీపంకర్ గెలిచారు. అయితే ఆ ఎన్నికను ఎన్నికల ట్రిబ్యునల్ రద్దుచేసి నందువల్ల ఈ ఉప ఎన్నిక తటస్థించింది. దీపంకర్ తిరిగి పోటీచేసి గెలిచారు.

చివరి తరగతి ప్రభుత్వ ఉద్యోగులను యింటి చాకిరీకి వినియోగించరాదు

కేరళ ప్రభుత్వ ఉత్తర్వు

తిరువనంతపురం, ఏప్రిల్ 20

చివరి తరగతి ప్రభుత్వోద్యోగులను వైఉద్యోగస్థుల యింటిపనులకు, వ్యక్తిగత పనులకు వినియోగించడాన్ని నిషేధిస్తూ రాష్ట్రప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వును ఉల్లంఘించిన వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని కేరళప్రభుత్వం నేడొక పత్రికాప్రకటన చేసింది.

ఇందుకు సంబంధించిన సర్క్యులర్ నకలును రాష్ట్ర ప్రభుత్వం నేడు విడుదలచేసింది.

లోగడ ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వును వ్యతిరేకంగా చివరి తరగతి ఉద్యోగులు వైవిధ్యమైన పనులకు వినియోగించడం జరుగుతోందనికన్పిస్తున్న ఫిర్యాదుల దృష్ట్యా ఇప్పుడీ సర్క్యులర్ జారీ చేస్తున్నామని ఆ ప్రకటనలో వుంది.

ఇటువంటి అవాంఛనీయమైన పైఖరి వ్యక్తి చెప్పకలవిందిగా ఉద్యోగులకు కేరళ ప్రభుత్వం హెచ్చరించింది.

కాశ్మీర్ యువరాజా సోవియట్ పర్యటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 20

కాశ్మీర్ సదర్ ఇ-రియాసత్ యువరాజా కరణ్ సింగ్ నేడిక్కడికి సమ్మేళనంకు తరచారు. ఆయన రెండు నెలలపాటు సోవియట్ యూనియన్‌లోనూ, పోలాండ్, చెకోస్లోవేకియా లోనూ పర్యటించి తిరిగి వస్తారు. ఆయన ఇక్కడ కొద్దిసేపు ఆగి పారిస్‌కు వెళ్ళి అక్కడ కొద్దిరోజులు గడిపి తిరిగి స్వదేశానికి వస్తారు.

తొంభయ్యో పడిలో ఎన్నికలపై చర్చిల్ మోజు

లండన్, ఏప్రిల్ 20

తన్నే జనరల్ ఎన్నికల్లో మళ్ళీ తాను పోటీచేయనున్నానని 85 ఏళ్ళ వృద్ధుడు సర్ విన్‌స్టన్ చర్చిల్ నేడు ప్రకటించారు. 3 సంవత్సరాల తరువాత మొట్టమొదటిసారిగా ఇక్కడ బకింగంహమ్‌షిర్‌లో ప్రసంగిస్తూ చర్చిల్ ఇలా అన్నారు:

"గత 55 సంవత్సరాలుగా నేను పార్లమెంటుకు ఎన్నిక అవుతూన్న మీ నియోజకవర్గంలో మరోసారి అభ్యర్థిగా నిలబడడానికి సిద్ధంగా వున్నాను."

చర్చిల్ ఈ 25 వ ఏటనుంచీ పార్లమెంటు సభ్యుడుగా వుంటున్నారు.

బొలీవియా తిరుగుబాటు నాయకుల ఆత్మహత్య

లాపాజ్, ఏప్రిల్ 20

బొలీవియా రాజధాని లాపాజ్ నగరంలో నిన్న తిరుగుబాటు తెచ్చినమిత్రవాద సాయుధుల్లో ఇద్దరు ఓఫీసర్ ఉన్నారా, కనీ కల్లా స్టోలు, ఆ తిరుగుబాటును ప్రభుత్వం అణచివేసే సరికి ఆత్మహత్య చేసుకున్నారని నేడు ఒకఅధికార ప్రకటన వెలువడింది తిరుగుబాటులో మొత్తం 28 మంది చనిపోయారనీ, నుమారు వందకుంది గాయపడ్డారనీ తెలుస్తోంది. బొలీవియా అంతటా ప్రభుత్వం ముట్టడి పరిస్థితులను విధించింది.

బొంబాయి, ఏప్రిల్ 20

మూసివేసిన బొంబాయి క్రానికల్ పత్రికను తిరిగి ప్రారంభించాలని ట్రేడ్ యూనియన్లూ, పౌరులూ నేడు ఆ పత్రికా కార్యాలయం ముందు ప్రదర్శన చేశారు.

ఈ ప్రదర్శన బొంబాయి పౌరసంఘం ఆధ్వర్యంలో జరిగింది.

చేనేత రిబేట్ దుర్వినియోగం

జరుగుతున్నట్లు అనుమానంగా వుందని ఆంధ్ర మంత్రి వెల్లడి

హైదరాబాద్, ఏప్రిల్ 20

చేనేత పరిశ్రమకు యిచ్చిన రిబేటు దుర్వినియోగం అవుతోందని, కాబట్టి మే నెల రెండవవారంలో ఉదకమండలంలో జరుగనున్న అఖిలభారత చేనేత సదస్సులో, చేనేతవస్త్రాల అమ్మకంపై యిచ్చే రిబేటును రద్దుచేసే విషయం చర్చకు తేవడానికి ఆంధ్ర ప్రభుత్వం నిశ్చయించిందని ఆంధ్ర ప్రభుత్వ లఘుపరిశ్రమల మంత్రి శ్రీ భగవంతరావుగారు చెప్పారు.

సదస్సు ఎజెండాలో ఈ ప్రత్యేక అంశాన్ని చేర్చవలసిందిగా ఆంధ్ర ప్రభుత్వం కోరింది.

చేనేతబట్ట వాడకందారులకు యిస్తున్న రిబేటు ఆచరణలో దుర్వినియోగమవుతోందని,ఆంధ్రప్రదేశ్ లఘుపరిశ్రమల మంత్రి శ్రీ అనగాని భగవంతరావుగారు నేడిక్కడ పత్రికలవారితో మాట్లాడుతూ ఇలా చెప్పారు.

అనేకపార్టు కోరిందని శ్రీ భగవంతరావుగారన్నారు. చీరలు, ధోతర్లు ప్రత్యేకంగా చేనేత పరిశ్రమకే కేటాయించాలనికూడ ఆంధ్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి తెలియజేసిందని కూడా ఆయన చెప్పారు. కాని ఈ విషయం అన్నింటికీ కేంద్ర ప్రభుత్వంనుండి యింతవరకు ఎట్టి సమాధానమూ రాకపోవడం శోచనీయమన్నారు.

రిబేటు సమస్య

రిబేటు విషయమై మాట్లాడుతూ, ఈ విషయమై ఉదకమండలం సమావేశం అన్ని విధాలా చర్చించి, తగు నిర్ణయానికి వస్తుందనే ఆశాభావాన్ని మంత్రిగారు తెలిపారు. రిబేటునుండి లభిస్తున్న మొత్తాన్ని చేనేత పరిశ్రమాభివృద్ధికి వినియోగించడమే రిబేటు రద్దుకోయబడడంలో ప్రధానోద్దేశ్యమన్నారు.

అఖిలభారత చేనేత సదస్సు మే 10, 11 తేదీలలో జరుగుతుంది. అయితే బెంగుళూరులో జరిగనున్న ఎ. ఐ. సి. సి. సమావేశంవల్ల ఈ సదస్సు తేదీలలో మార్పు వుండవచ్చునని కూడా మంత్రి శ్రీ భగవంతరావు తెలియజేశారు.

కేరళ భూసంస్కరణల బిల్లు రాష్ట్రకాంగ్రెసు కమిటి ప్రకటన

ఎర్నాకులం, ఏప్రిల్ 20

రాష్ట్రంలో కొద్దిపాటి భూములున్నవారికి యిస్తున్న బిల్లులో కంటే యింకా కొన్ని మార్పులను కల్గించవలసిందిగా కేరళ ప్రదేశ్ కాంగ్రెసుకమిటీ నేడొక ప్రకటనలో కోరింది.

కేరళ భూసంస్కరణల బిల్లులోని హంగులపై తన తుది నిర్ణయాన్ని ప్రకటిస్తూ కేరళ కాంగ్రెసు కమిటీ పై విధంగా తెల్పింది.

నారాయణఖేడ్ తాలూకా

మెదక్ రెవెన్యూ ప్రాంతంలో కలుపుతూ ప్రభుత్వ ప్రకటన

హైదరాబాద్, ఏప్రిల్ 20

ప్రస్తుతం సంగారెడ్డి రెవెన్యూ డివిజన్‌లో భాగంగావున్న నారాయణఖేడ్ తాలూకా యికనుండి సంగారెడ్డి రెవెన్యూ ప్రాంతంలోనూ, ప్రస్తుతం మెదక్ రెవెన్యూ డివిజన్ క్రిందనున్న మెదక్ రెవెన్యూ ప్రాంతం, నర్సాపూర్ తాలూకాలకు కలుపబడుతుందని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఒక ఉత్తర్వు చేసింది. (వి. వి)

మధుర - తిరువనంతపురంల మధ్య రోజువారీ విమాన సర్వీసును ప్రారంభించారు.

టిబెట్టు సమస్య

చైనా ప్రధాని ప్రకటనకు భారత ప్రభుత్వ వర్గాల సంతృప్తి

దలైలామా ప్రకటన చాలా అంశాలను వివరించలేదని కూడా భావన

మద్రాసు, ఏప్రిల్ 21

చైనా ప్రధాని చౌ-ఎన్-లై టిబెట్‌పై చేసిన ప్రకటనపట్ల సంతృప్తి, దలైలామా తేజ్‌పూర్ ప్రకటనలో వివరించకుండా - దాటవేసిన అంశాలపట్ల ఆరక్తి, ఈ రెండు భావాలను కేంద్రప్రభుత్వవర్గాలవారు వెల్లడిస్తున్నారని "హిందూ" పత్రిక ప్రధాన రాజకీయ విలేఖరి శ్రీ కె రంగస్వామిగారు వ్రాస్తున్నారు. చైనా ప్రధాని ప్రకటన టిబెట్ సమస్యను శాంతియుతంగా పరిష్కరించేందుకు మార్గాన్ని సుగమం చేస్తున్నదనికూడా ఎంచబడుతున్నట్లు తెలియజేస్తున్నారు.

శ్రీ రంగస్వామి నేటి 'హిందూ' పత్రికలో ఇలా వ్రాశారు:

టిబెట్ స్వపరిపాలనకు చైనా భంగం కలిగించినప్పటికీ, చైనా పూర్వభావి భారాన్ని టిబెట్లు పూర్తిగా అంగీకరించలేదని దలైలామా తన తేజ్‌పూర్ ప్రకటనలో అన్నారు.

అయితే దలైలామా ప్రకటన చాలా అంశాలను వివరించడంలేదనే దాట వేసింది.

లాసాలోని చైనా సైనికకమాండర్ అయిన జనరల్ టాన్‌కు, దలైలామాకు ఉత్తర ప్రత్యుత్తరాలు జరిగాయి పెకింగ్ ప్రభుత్వం విడుదల చేసిన ఈ ఉత్తర ప్రత్యుత్తరాలు ప్రజలకు భారత ప్రభుత్వ ప్రతినిధి శ్రీ పి. యన్. మీనన్ దలైలామాకు రూపించారు.

చైనా కేంద్ర కార్యాలయంలో ఒక సాంస్కృతిక ప్రదర్శనానికి హాజరుకావటానికి తాను అంగీకరించిన మాట నిజమేనని దలైలామా అంగీకరించారు. ఉత్తర ప్రత్యుత్తరాల విషయం ఆయన నిరాకరించలేదు. పైపెచ్చు దలైలామా ప్రకటన లోకి 'రాయబారాలు' అనే మాటవుంది. టిబెట్‌లో శాంతిని స్థాపించి ప్రజల ఆందోళనను తొలగించటానికి చైనా అధికారులతో రాయబారాలు 'జరిగించినట్లు ఆయనే చెప్పుకున్నాడు'. 'రాయబారాలు' అనే మాటలోనే దలైలామా వ్రాసిన ఉత్తర ప్రత్యుత్తరాల ప్రవృత్తి మారిపోవడం తున్నదని న్యూఢిల్లీ వర్గాలు భావిస్తున్నాయి.

వివిధ ఘటనలు

ఇంతకంటే ముఖ్యమైన మరొక అంశాన్ని దలైలామా దాటవేశారు 1956 లో టిబెటు సన్నాహక కమిటీ ఏర్పడకముందు జరిగిన ఘటనలన్నిటినీ దలైలామా ఒకవరుసక్రమంలో తెలియజేశారు. ఆపిమ్మట 1959 మార్చి 10వ తేదీ ఘటనల విషయం దలైలామా ప్రస్తావించారు. ఈ మధ్యకాలంలో అనగా 1956 నుండి 1959 వరకు గల మూడేండ్ల కాలంలో ఏమి జరిగిందో దలైలామా చెప్పలేదు ఇదికాలాముఖ్యమైన విషయం.

సంస్కరణలను ప్రవేశపెట్టే బాధ్యతను మరొక ఆరేండ్ల వరకు స్థానిక ప్రభుత్వానికి ఇస్తున్నామని 1956 లో చైనా కేంద్రప్రభుత్వం ప్రకటించింది. ఈ సంస్కరణల అమలుకై స్థానిక ప్రభుత్వం 56-59 మధ్య మూడేండ్ల కాలంలో ఏమి చేసింది, లేక ఏమి చేయలేదు అనేది చాలా ముఖ్యమైన విషయం. ఈ మూడేండ్లలోనే టిబెట్‌లో అభివృద్ధినిరోధకులు తమ తిరుగుబాటు సన్నాహాలు చేసుకున్నారని చైనా ప్రభుత్వం అంటున్నది.

కొన్ని ప్రశ్నలు

మరొక అంశంకూడా గమనార్హం. చైనాలో రాయబారాలు ప్రారంభం కావటానికి, లాసాకుండి దలైలామా తొలిపోవటానికి మధ్య తొలిదశలు గడిచింది. ఈ మధ్యకాలంలో ఏం జరిగిందో దలైలామా ప్రకటన తెలియజేయటంలేదు. అది తెలుసుకున్నప్పుడే, మార్చి 10 ఘటనలలో మొట్టమొదటగా తుపాకులు పేల్చింది ఏ ఎత్తుబడిలో స్పష్టమౌతుంది. ఈ పోరాటం 'లాసా' కొరకు జరిగిన పోరాటంకాదు. 'దలైలామా' కొరకే ఈ పోరాటం జరిగింది

చైనా ప్రభుత్వ కార్యాలయంలోని సాంస్కృతిక ప్రదర్శనానికి దలైలామా తనకుతాను వెళ్ళాలని నిశ్చయించుకున్నప్పుడు, టిబెటు 'పౌరులు' చైనా వారికివ్యతిరేకంగా, దలైలామా భవనం ఎదుట ప్రదర్శనలు ఎందుకు చేయవలసి వచ్చింది? ఇది బోధపడకుండా ఉంది.

రాయబారాలు జరుగుతుండగానే, చైనావారు అనవసరంగా సైనిక బలాలను లాసాకు తెచ్చారని, మార్చి 17 వ తేదీ భవనంపై కొన్నిగుండ్లు ప్రయోగించబడ్డాయని, ఆపిమ్మటనే ఈ కలహోదాయకం, తాము లాసాను వదలి పెట్టాలనే నిర్ణయానికి వచ్చారని దలైలామా అంటున్నాడు.

కాని భారత ప్రభుత్వానికి అందిన సమాచారం ప్రకారం మార్చి 17 కే దలైలామా లాసాను వదలిపెట్టారు. రెండు మూడు రోజుల తర్వాతగాని చైనావారికి విషయం తెలియలేదు. దలైలామాను తమ పక్షానికి తిప్పుకోవాలని ప్రయత్నిస్తున్న చైనావారు దలైలామా భవనంలో ఉండగానే కుపాకి గుండ్లు ఎందుకు పేలుస్తారు?

ఈ విషయాన్ని తరిగొంత కాలానికైనా స్పష్టంకావు.

చౌ ఎన్ లై ప్రకటనపట్ల సంతృప్తి

టిబెట్‌పై చైనా ప్రధాని చౌ ఎన్ లై చేసిన ప్రకటనపట్ల ఢిల్లీ అధికారవర్గాలు సంతృప్తి తెలియజేస్తున్నాయి. భారత-చైనాల మధ్య గల సత్సంబంధాలను టిబెట్ ఘటనలు భగ్నం చేసుకోవద్దని చౌ ఎన్ లై స్పష్టంచేశారు. టిబెట్‌పై ప్రధాని నెహ్రూ చేసిన ప్రకటనకు చౌ ఎన్ లై ఆమోదించారు. 'టిబెట్ స్వపరిపాలనాధికారాన్ని, టిబెట్ ప్రజల మత విశ్వాసాలను, ఆచారాలను, సాంస్కృతికాయాలను, ప్రాచీన సాంకేతికతను' కాపాడతామని చౌ ఎన్ లై ప్రకటించారు. లాసాకు తిరిగి రావలసిందిగా దలైలామాకు చైనా ప్రధాని విజ్ఞప్తి చేశారు.

చౌ ఎన్ లై ప్రకటన టిబెట్ సమస్యను శాంతియుతంగా పరిష్కరించటానికి మార్గాన్ని సుగమం చేస్తున్నదని ఢిల్లీ ప్రభుత్వవర్గాలు భావిస్తున్నాయి.

కండ చక్కెరపై పన్ను తగ్గింపు

లోక్‌సభలో శ్రీ మొరార్జీ దేశాయి వెల్లడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 20

కండచక్కెరపై విధించిన పన్ను తగ్గించడానికి కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందని ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ దేశాయి నేడు లోక్‌సభలో వెల్లడించారు.

శ్రీ దేశాయి ఆర్థిక బిల్లును ప్రవేశపెడుతూ, కండ చక్కెరపై ఎక్సైజ్ పన్నును హెచ్చించటంవల్ల వచ్చిన విమర్శనలను దృష్టిలో పెట్టుకొని యీ తగ్గింపు చేయబడిందన్నారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు:

'బల్క్ టేబుల్' ఫ్యాక్టరీలో తయారయ్యే కండచక్కెరపై విధించే మామూలు ఎక్సైజు పన్ను హండ్రెడ్ వెయిట్‌కు రూపాయల 4 వరకూ వైనలు, ఇతర విధాల తయారయ్యే కండచక్కెరపై 8 రూపాయల 92 వరకూ వైనలు తగ్గిస్తాను.

ఇక అదనపు ఎక్సైజు పన్ను విషయం: బల్క్ టేబుల్ ఫ్యాక్టరీలో తయారయ్యే కండచక్కెరపై హండ్రెడ్ వెయిట్‌కు 68 వరకూ వైనలూ, ఇతర విధాల తయారయ్యే కండచక్కెరపై 49 వరకూ వైనలు తగ్గిస్తాను.

ఈ తగ్గింపులవల్ల ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వానికి వచ్చే ఆదాయం 61 లక్షలు తగ్గుతుంది. మొత్తం సుంక

(మిగతా 5 వ పేజీలో)

ముస్సోరిలో దలైలామా

ముస్సోరి, ఏప్రిల్ 21

దలైలామా ఆయన పరివారమూ నేటి ఉదయం యిక్కడికి చేరుకున్నారు. దలైలామాకు ముస్సోరి నగర సమితి అధ్యక్షుడు శ్రీ జగన్నాథశర్మ స్వాగతమిచ్చారు.

అజాద్ కాశ్మీరు ప్రభుత్వం రాజీనామా

రావల్పిండి, ఏప్రిల్ 19

అజాద్ కాశ్మీరు అధ్యక్షుడు మహమ్మద్ ఇబ్రహీంఖాన్, అతని మంత్రివర్గమూ రాజీనామాచేసినట్లు అజాద్ కాశ్మీర్ రాజధాని ముజఫరాబాద్ నుండి వార్తలువచ్చాయి.

జంట నగరాల ప్రజలకు సరసమైన ధరలకు బియ్యం?

రాష్ట్రప్రభుత్వ ఆలోచన

హైదరాబాద్, ఏప్రిల్ 21

జంట నగరాల్లోని (హైదరాబాద్, సికింద్రాబాద్) ప్రజలకు సరసమైనధరలకు బియ్యం అందించేందుకు, 50 శాతమున్నల బియ్యాన్ని ప్రొక్యూర్ చేయాలని ఆంధ్రప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు తెలియవస్తోంది.

బోలే నాటిదోలు కూడా తెరవబడ్డవని విశ్వసనీయ వర్గాలద్వారా తెలుస్తోంది.

ఈ విషయంలో ప్రదేశ్ కాంగ్రెసు పార్టీవారు ప్రభుత్వంతో సమాలోచనలు జరుపుతున్నట్లు, ఈ సెలవుల లోపలే ఏదో ఒక నిర్ణయం జరుగవచ్చునని తెలుస్తోంది. (వి. వి)

అప్పులు వసూలుచేయలేదని ముస్సుదుల తొలగింపు

పలకొండ, ఏప్రిల్ 18

రైతులకు యిచ్చిపుండు ప్రభుత్వ అప్పులకు వసూలు చేయనందువల్ల చిత్తూరుజిల్లా పలకొండ తాలూకా గంగవరం, మొదలు మొదలైన గ్రామాల ముసలులు తమ పదవులకు రాజీనామాలు ఉద్యోగాల నుండి తొలగించారు. ప్రక్కగ్రామ ముసలులు మాత్రమూ వుద్యోగం పోతుందని రైతులవద్ద నిర్బంధంగా వసూలు చేస్తూవున్నారు. రైతు ఆందోళన పడుతున్నారు.

నెల్లూరు

నెల్లూరు స్టోనుహౌసుపేట శ్రీ కన్యకాపరమేశ్వరీ దేవాలయంలో శ్రీ బల్లి బసవలింగ భాగవతార్‌గారికి తేదీ 25 వ తారీకు ఒక సంగీతకచేరీ జరుగుతుంది. ఈ సమ్మేళనభక్త శ్రీ వాకాటి సుబ్బిశెట్టిగారు అధ్యక్షత వహించారు.

తెలంగాణా పంచాయితీ ఎన్నికలు

మెదక్ జిల్లాలో కమ్యూనిస్టుల విజయాలు

(విశాలాంధ్ర విలేఖరి)

మెదక్, ఏప్రిల్ 21

మెదక్ జిల్లా, మెదక్ తాలూకా పంచాయితీ ఎన్నికలలో కమ్యూనిస్టుపార్టీ ఇప్పటికి ఎనిమిది గ్రామాలలో విజయం పొందింది. అదేజిల్లాలోని గజ్వేలు తాలూకాలో మరో అయిదుగ్రామాలలో విజయం పొందింది.

ఈ విషయాన్ని కమ్యూనిస్టు కాయ పోటీ చేసిందు, కమ్యూనిస్టు అభ్యర్థులు, పార్టీ బలపరచినవారూ మొత్తం స్థానాలన్నింటికి పోటీ చేసినట్లు ఎన్నికైనారు.

(మిగతా 5 వ పేజీలో)

వికారి నామ సంవత్సర
చాంద్రమాన చైత్రమాసం
శుద్ధ చతుర్దశి మ. 1-15
హస్త ఉ. 8-24

విశాలాంధ్ర

బుధవారం 22-4-1959

చేనేత సహకార సంఘంలో అక్రమాలు

సహకారోద్యమాన్ని సర్వతోముఖంగా అభివృద్ధి చేయాలనే పిలుపులు పదే పదే వినవస్తున్నాయి. కాని ప్రస్తుతం అనేక సహకారసంఘాలలోనూ, బ్యాంకులలోనూ కొనసాగుతున్న అక్రమాలు, అవినీతి, అశ్రితపక్షపాతం ప్రజల్లో సహకార ఉద్యమం యెడలనే ఏవగింపు కలిగిస్తున్నాయి.

అసలు యీనాడు అనేక సహకార సంస్థలు కొన్ని ముఠాలకు చెందిన స్వంత జమీందారీగా పనిచేస్తున్నాయంటే అతిశయోక్తి కానేరదు. ఇటువంటి సంస్థల్లో ఒకటి ఆంధ్రదేశ చేనేత సహకార సంఘం. తగు ఆదాయంలేక అనేక దుస్థితులకు గురవుతున్న వారు చేనేత పారిశ్రామికులు. వారిని ఉద్ధరించడానికి ఉద్దేశించబడినది ఈ సంస్థ. ఇందులో ప్రభుత్వానికి 51 శాతం వాటా లున్నాయి. ఆంధ్రప్రాంతంలో గల చేనేత మగ్గాలలో మూడవవంతు మగ్గాలకు మాత్రమే దీని సభ్యత్వం పరిమితమైయున్నది. సహకారోద్యమానికి పెలుపలపుష్టి చేసే వారిని ఆకర్షించడానికి తగు పరిశీలన జరుపుతుందని ఆశిస్తున్నాం. హైదరాబాద్‌లో వున్న కేంద్రచేనేత సహకార సంఘాన్నీ, ఆంధ్రదేశ చేనేత సహకార సంఘాన్నీ కలిపి ఒకే సంస్థగా రూపొందించకుండా ఈ స్వార్థపరముఠాలే అడ్డుపడుతున్న విషయాన్ని గమనించి, విలీనీకరణకొరకు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం. చేనేత పారిశ్రామికుల పేరిట, సహకార ఉద్యమం పేరిట కొందరు స్వార్థపరులు కొనసాగిస్తున్న అక్రమ ప్రవర్తనను చేనేత పారిశ్రామికులు గుర్తిస్తారని భావిస్తున్నాం.

రుద్రంపూరు వర్క్‌షాప్ పనివారిచే జీతాల నిరాకరణ

కొత్తగూడెం, ఏప్రిల్ 18

రుద్రంపూరు ఏరియాలో క్రొత్త స్క్రీనింగు ప్లాంటుపద్ద, వర్క్‌షాపు ఇంచార్జి శ్రీ మాత్యూస్‌గారు కంపెనీ పని వదలి వెళ్ళిపోతున్నందున అతని పర్యవేక్షణలోనే బెల్టులను ప్రవేశపెట్టే కార్యక్రమంపూర్తిచేయవలెనని కంపెనీ ఉన్నతాధికారులు ఏప్రిల్ 5 నుండి 11వ తేదీవరకు పనివారిచే ఓవర్‌టైము చేయించి, పని పూర్తి చేయించారు. శ్రీ మాత్యూస్ రాజీనామా యిచ్చి వెళ్ళిపోయారు.

అయితే ఓవర్‌టైము చేసినందుకు ఆహారానికి అదనపుబిల్లు కట్టకుండా మామూలుబిల్లు మాత్రం చెల్లించటానికి ప్రయత్నం జరిగింది. పనివారందరు ఈ అన్యాయానికి అసమ్మతిగా బిల్లులు తీసుకొన నిరాకరించారు. ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు.

అనవసరంగా యిలాంటి అనారోగ్యకరమైన వాతావరణం ఏర్పడటానికి కారణ మెవరాయని విచారించగా, రుద్రంపూర్ ఏరియాలు ఓవర్‌టైముకు బిల్లు చెల్లించటానికి నిరాకరించాడని తేలింది. ఏజంటుకు పైఅధికారులు ఓవర్‌టైముకు తప్పనిసరిగా వెంటనే బిల్లు చెల్లించవలెనని ఆదేశించినట్లు తెలుస్తున్నది.

వర్క్‌షాప్ వారికి ఓవర్‌టైం జీతం యిచ్చేవరకున్నూ, వని పనివారి నుండి మినహాయించిన పైకమును వాపసు యిచ్చే వరకున్నూ, జీతాలను నిరాకరించుటకు పనివారు నిశ్చయించుకొనియున్నారు.

సవ్యంగా పనిచేస్తున్న రైల్వే ఉద్యోగులకుప్రోత్సాహంలేదు

రైల్వే సవరణబిల్లుపై మాట్లాడుతూరాజ్యసభలో శ్రీ రాజబహదూర్‌గౌడ్ ఆక్షేపణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 20

ఇప్పుడున్న నిబంధనలను ఖచ్చితంగా అమలుజరిపేందుకు బదులు రైల్వే అధికారులు నిబంధనల ననుసరించి చర్యలను తీసుకొంటున్న రైల్వే ఉద్యోగులను నిరుత్సాహ పరుస్తున్నారని నేడు రాజ్యసభలో కమ్యూనిస్టు సభ్యుడు డాక్టర్ రాజబహదూర్ గౌడ్ విమర్శించారు.

లోక్‌సభలో యింతకుముందే ఆంగీకరించబడిన భారతీయ రైల్వే (సవరణ) బిల్లుపై నేడు రాజ్యసభలో చర్చ జరిగింది.

టిక్కెట్లు లేకుండా ప్రయాణం చేసేవారిపైనా, అలారం గొలుసును దుర్వినియోగపరిచేవారిపైనా కఠినచర్యలు తీసుకొనేందుకు ఈబిల్లు అధికారమిస్తుంది.

రైల్వేశాఖ ఉపమంత్రి శ్రీ యస్. వి. రామస్వామి బిల్లును సభవారి ముందు చర్చకు ప్రవేశపెడుతూ బిల్లులో అదనంగా చేర్చబడ్డ అంశాల ఫలితంగా టిక్కెట్లు లేకుండా ప్రయాణం చేసేవారు తగ్గిపోతారనీ, అలారం గొలుసును అనవసరంగా లాగి దుర్వినియోగపరచే పద్ధతి సమసిపోగలదనే ఆశాభావాన్ని వెలిబుచ్చారు.

డాక్టర్ రాజబహదూర్ గౌడ్ (కమ్యూనిస్టు - ఆంధ్ర) మాట్లాడుతూ ఇప్పుడున్న నిబంధనలను ఖచ్చితంగా అమలుపరుస్తున్న రైల్వే ఉద్యోగులను పై అధికారులు నిరుత్సాహ పరుస్తున్నారని విమర్శించారు. ట్రావెలింగ్ టిక్కెట్లు ఇన్‌స్పెక్టర్లు తమ పనులను చక్కగా నిర్వహించుతున్నారన్నారు. కాని వారికి అవసరమైన సౌకర్యాలను నిరాకరించడమేగాక, వారు తమ బాధ్యతలను సవ్యంగా నిర్వహించుతున్నందుకు ఎలాంటి ప్రోత్సాహాన్ని యివ్వడంలేదని అన్నారు. తమ బాధ్యతలను చక్కగానూ, సవ్యంగానూ నిర్వహించిన ఉద్యోగులపై చర్యలను తీసుకొన్న ఉదంతాలను డాక్టర్ గౌడ్ ఉదహరించారు. ఈ సందర్భంలోనే ఆయన ఆంధ్ర విద్యామంత్రిని టిక్కెట్టు అడిగిన ఉద్యోగిని క్షమాపణ చెప్పమని ఆదేశించిన విషయాన్ని వివరించారు.

సక్రమంగా తమ పనులను చేసే వారిని రైల్వేఅధికారులు తగువిధంగా ప్రోత్సహించడం అవసరమని డాక్టర్ గౌడ్ విజ్ఞప్తిచేశారు.

శ్రీమతి యశోదారెడ్డి (కాంగ్రెసు-ఆంధ్ర) మాట్లాడుతూ కొత్తగా ప్రవేశపెట్టబడుతున్న బిల్లులవల్ల ఆచరణలో ఎలాంటి ప్రయోజనం కలుగబోదని అన్నారు టిక్కెట్లులేకుండా ప్రయాణాలు చేయడం, అలారం గొలుసును దుర్వినియోగంచేయడం-ఇవన్నీ కాసవానికి సంబంధించినవి కానీ, కేవలం రైల్వే పరిపాలనా నిర్వహణకు సంబంధించిన విషయాలనీ ఆమె అన్నారు ఇప్పుడున్న నిబంధనలను ఖచ్చితంగా అమలుజరపడమే నేడు కావలసిందని ఆమె స్పష్టంచేశారు.

శ్రీ యస్. యమ్. లింగం - (కాంగ్రెసు-మద్రాసు) కఠిననిబంధనలవలన ఆశ్చే ప్రయోజనం వుండబోదనే సందేహాన్ని వెలిబుచ్చారు. దోషులనురైల్వే అధికారులు పట్టుకొనలేక పోతున్నారని ఆయనన్నారు.

శ్రీ అక్బర్ అలీఖాన్ (కాంగ్రెసు) ఆంధ్ర, టిక్కెట్టులేకుండా ప్రయాణం చేయకూడదని ప్రచారంచేయాలన్నారు ఉత్సవాలకు వెళ్ళే పేదలకు, విద్యార్థులకు చౌక టిక్కెట్లను యిచ్చే సంప్రదాయాన్ని నెలకొల్పాలన్నారు.

శ్రీ యస్. సి. శేఖర్ (కమ్యూనిస్టు-కేరళ) మాట్లాడుతూ సహేతుకమైన కారణాలతో అలారం లాగేవారిని చట్టంక్రింద అనవసరమైన ఇబ్బందులు పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

సభ వాయిదా పడేటప్పటికి ఇంకా చర్చ ముగియలేదు.

పాక్ నియంత సైనిక లక్ష్యం

కరాచీ, ఏప్రిల్ 20

పశ్చిమ, ఆగ్నేయాసియాల్లోని తన మిత్రదేశాలతో పాటుగా పాకిస్తాన్ కూడా చాల బలమైన రక్షణశక్తిగా ఉండాలనీ, ఆర్థికంగాకూడా సౌష్టవంగా ఉండాలనీ పాక్ సైనిక నియంత జనరల్ ఆయూబ్‌ఖాన్ నేడొక ఉపన్యాసంలో అన్నారు. పాకిస్తాన్‌లో అమెరికా సహాయ కార్యక్రమంపై అజమాయిషీ నిమిత్తం ఏర్పడిన అమెరికా ప్రతినిధి సంఘ సమావేశంలో ఆయన ఆ ప్రసంగం చేశారు.

సైనికంగా ఇలా బలమైన స్థానాన్ని ఆక్రమించి ఉండాలనడంలోనూ, ఆర్థికంగా బిక్షార్థతంతం కాకూడదనడంలోనూ ఉద్దేశం దురాక్రమణ ఏరూపంలో వచ్చినా తట్టుకొని ఉండగలగడమే అని ఆయన అన్నారు.

ఆంధ్రప్రదేశ్ బాబిన్ పరిశ్రమ కార్మిక సంఘ కార్యవర్గం

హైదరాబాద్, ఏప్రిల్ 20

ఆంధ్రప్రదేశ్ బాబిన్ పరిశ్రమ కార్మికసంఘ ప్రథమ వార్షిక మహాసభ సంఘాధ్యక్షుడు శ్రీ జవంజి అధ్యక్షతన మొన్న 18వ తేదీన యిక్కడ జరిగింది.

డి. బి. ఆర్. మిల్లు కార్మిక సంఘం నుండి, జిందా టి లిమిటెడ్ ఫ్యాక్టరీ, హైదరాబాద్ ఫార్మస్యూటికల్ వర్క్స్, కెమికల్ వర్క్స్‌కు చెందిన కార్మిక సంఘాలనుండి మహాసభకు పరిశీలక ప్రతినిధులు వచ్చారు.

ప్రధాన కార్యదర్శి శ్రీ అమలూక్‌రామ్ నివేదిక సమర్పించారు. ఆ నివేదికలో, బాబిన్ పరిశ్రమ స్థితిగతులన్నీ గూర్చి క్లుప్తంగా వివరించారు. పరిశ్రమ యాజమానులు, కార్మికులు సహకరిస్తేనే బట్టలపరిశ్రమ అవసరాల్ని ఫ్యాక్టరీ తీర్చగల్గుతుందని కార్యదర్శి చెప్పారు.

ఆ నివేదిక యింకా యిలా విమర్శించింది:

కార్మికులకిచ్చే వేతనాలు, కరువు భత్యం చాల నికృష్టంగా వున్నాయి. పరిశ్రమ నిర్వహణలో అనేక లోపాలుండడంవల్ల ఉత్పత్తి కుంటుపడుతున్నది.

కోశాధికారి శ్రీ నారాయణరావుగారు సమర్పించిన లెక్కలను మహాసభ ఆమోదించింది.

సిర్పూర్, సర్ సిల్క్ మిల్లు కార్మికులు బిల్లాలకు వ్యతిరేకంగా వీరోచితంగా పోరాటం జరుపుతున్నందుకు అభినందిస్తూ మహాసభ ఒక తీర్మానం ఆమోదించింది. కార్మికుల తరఫున ప్రభుత్వమే జోక్యం కల్పించుకొని వివాదం పరిష్కరించవలసిందిగా ఆ తీర్మానంలో కోరాయి.

అసమాన త్యాగనిరతిని ప్రదర్శించిన ఎస్. జి. వో.లనుకూడా అభినందిస్తూ మహాసభ వేరొక తీర్మానంచేసింది.

వచ్చే సంవత్సరానికి శ్రీ అమలూక్‌రామ్ బాబిన్ కార్మిక యూనియన్ కార్యదర్శిగా ఏకగ్రీవంగాఎన్నికైనారు. శ్రీ సయ్యద్ అహ్మద్; తన ప్రత్యర్థియైన శ్రీ షేర్‌లీ పోటీనుండి విరమించుకోవటంతో ఏకగ్రీవంగా యూనియన్ అధ్యక్షుడుగా ఎన్నికైనారు.

ఇతర యూనియన్ కార్యవర్గ సభ్యులు: శ్రీయుతులు వెంకట్రేశం (ఉపాధ్యక్షుడు), ఆదివయ్య (ఆర్గనైజింగ్ కార్యదర్శి), ఎమ్. డి. ఇస్మాయిల్ (సంయుక్త కార్యదర్శి), నారాయణరావు (కోశాధికారి). (వి వి)

ప్రజలపై పరోక్ష పన్నులభారం

లోక్‌సభలో శ్రీ పరులేకర్ విమర్శ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 20

నేడు లోక్‌సభలో ఆర్థిక బిల్లుపై జరిగిన చర్చ సందర్భంలో ప్రసంగిస్తూ కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ యస్. వి. పరులేకర్ (బొంబాయి) బిల్లులో ప్రతిపాదించిన పరోక్ష పన్నులకు తన వ్యతిరేకతను వెల్లడించారు.

ఈ పన్నులభారం ప్రత్యక్షంగా భరించవలసిన లక్షలాది ప్రజలు ఇంకా ఈ అదనపుభారాన్ని మోయగలస్థితిలో లేరని ఆయన అన్నారు.

ఖర్చులలో ఇంత పొదుపు చేయడానికి వీలులేదన్న మొరార్జీ వాదనతో తాను ఏకీభవించలేనని శ్రీ పరులేకర్ అన్నారు.

పన్నులు రోజు రోజుకు అధికం కావడంవలన ప్రజల పరిస్థితి మరింత దుర్భరమవుతున్నదనీ, వారి కొనుగోలుశక్తి పడిపోతున్నదనీ ఆయనన్నారు. రైల్వే ప్రయాణీకుల వలన ఆదాయంలోతగ్గుదల, జౌళి, సిమెంటు, పంచదార పరిశ్రమల్లో నేడు ఏర్పడిన సంక్షోభానికి ప్రధానంగా ప్రజల కొనుగోలుశక్తి తగ్గిపోవడమే కారణమని శ్రీ పరులేకర్ అన్నారు. ఆర్థికమంత్రి అభిమానపడుతూ ధనవంతులపై ప్రహారమవుతున్నట్లు కనబడుతుంది. పన్నులను ఎగవేసేవారిపై ఎలాంటి దర్యాప్తు తీసుకొనడంలేదు. దానినిబట్టే ప్రభుత్వ వైఖరి ఏ ధోరణిలో వున్నదో గమనించవచ్చునని ఆయన అన్నారు.

శ్రీ విశ్వనాథ్ రాయ్ (కాంగ్రెసు-యు. పి.) కందపరి పంచదారపై పన్నును విధించడాన్ని సమర్థించారు.

శ్రీ జస్వంతరాజ్ మెహతా (కాం) మాట్లాడుతూ ధరలు యథారీతిగా కొనసాగటట్లు చూడాలన్నారు.

శ్రీ నాథ్‌పాని (కాంగ్రెస్) మాట్లాడుతూ, పైలాన్ చీరలపై గజానికి నాలుగణాలో ఆరణాలో చొప్పున పన్ను విధించవలసిందిగా సూచించారు.

మొదట స్వతంత్ర సభ్యుడు శ్రీ మినూ మసానీ చర్చను ప్రారంభిస్తూ పన్నుల వ్యవస్థలో చేసిన మార్పులను తొందరపాటుతో చేసినవని విమర్శించారు. పన్నుల విధానంలో మార్పులు తీసుకొని రాదలచినప్పుడు బిల్లును పెర్లెక్ట్ కమిటీకి పంపించి వుండవలసిందన్నారు.

పంజాబు కమ్యూనిస్టు సమితి సమావేశం

ముఖ్యమంత్రి ఆరోపణలను ఖండిస్తూ తీర్మానం

పాటియాలా, ఏప్రిల్ 20

మూడురోజులుగా యిక్కడ జరుగుతున్న పంజాబు కమ్యూనిస్టు సమితి సమావేశం నిన్నటితో ముగిసింది.

కిసాన్ సభకూ, కమ్యూనిస్టు నాయకులకూ వ్యతిరేకంగా యిటీవల పంజాబు ముఖ్యమంత్రి చేసిన ప్రసంగాలను గురించి ప్రధానమంత్రికి, దేశవ్యవహారాల మంత్రికి ఒక మెమొరాండంను సమర్పించాలని రాష్ట్ర కమ్యూనిస్టు సమితి నిర్ణయించింది.

సమావేశానికి పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ అజయఘోష్, పార్టీ కేంద్ర కార్యవర్గ కార్యదర్శులలో ఒకరైన శ్రీ బి. టి. రణదివే గార్లు ప్రత్యేక ఆహ్వానంపై హాజరయ్యారు. సమావేశానికి 75 మందికి 68 మందిహాజరయ్యారు.

కమ్యూనిస్టులు కొన్ని ప్రాంతాల్లో అయుధాలను సేకరిస్తున్నారంటూ ముఖ్యమంత్రి చేసిన ఆరోపణలను ఖండిస్తూ ఒక తీర్మానం చేశారు. కమ్యూనిస్టులపై దౌర్జన్యాలను ప్రోత్సహించుతున్న రాష్ట్ర ప్రభుత్వ విధానాన్ని గురించికూడా ఆ తీర్మానంలో నిరసించారు.

ఈ సమస్యను పార్లమెంటులో కూడా లేవదీయదలచామని పార్టీ ప్రతినిధిబృందం పత్రికలవారితో అన్నారు.

అంగీకరించబడిన భారత విదేశాంగ విధానాన్ని బహిరంగంగా త్రోసిపుచ్చుతున్న ముఖ్యమంత్రి సర్దార్ ప్రతాప్‌సింగ్ పైరాన్ ప్రభుత్వపు నిరసించుకూడాకూడా సమావేశంలో మరో తీర్మానం చేశారు. భారత-చైనా ప్రజలమధ్య ఒక విధమైన ద్వేషభావాన్ని రెచ్చగొట్టే విధంగా శ్రీ కైరాన్ ప్రసంగాలను చేస్తున్నారు. 'చైనా ఒక వేళ టిబెట్ ద్వారా భారతదేశంపై దాడిచేస్తే భారత కమ్యూనిస్టు పార్టీ తన మాతృదేశాన్ని వెన్నుపోటు పొడుస్తుంది' అనే మాటలను కూడా కైరాన్ ఉపయోగించుతున్న విషయాన్ని ఆ తీర్మానంలో పేర్కొన్నారు.

ఉత్తర ప్రదేశ్ కమ్యూనిస్టు మహాసభ

రాజకీయ, నిర్మాణ నివేదిక ఆమోదం

లక్నో, ఏప్రిల్ 20

ఉత్తరప్రదేశ్ కమ్యూనిస్టు పార్టీ మహాసభ నేడు రాష్ట్రకార్యదర్శి ప్రతిపాదించిన రాజకీయ నిర్మాణ నివేదికను ఆమోదించింది. ఇప్పటికి మూడురోజులుగా జరుగుతున్న ఈ మహాసభ మరో రెండురోజులు జరుగుతుంది.

మహాసభకు సుమారు ఆరువందల మంది ప్రతినిధులు, ఎన్నికయిన ప్రేక్షకులు వచ్చారు.

భారత కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శులలో ఒకరయిన ఏ. కె. గోపాలన్ నేటి సమావేశంలో ప్రసంగిస్తూ, నాగపూర్ నిర్ణయాలుచేసినందుకు కాంగ్రెస్ నాయకత్వాన్ని అభినందించారు ఈ నిర్ణయాలు చేయడంతో దేశమంతటిలోనూ వ్యవసాయ సంస్కరణలపై పెద్దఎత్తున వాదోపవాదాలూ, చర్చలూ ప్రారంభమయాయి అన్నారు.

సహకార వ్యవసాయాన్ని అమలు జరపాలంటే ముందుగా వ్యవసాయ సంస్కరణలూ, కనుకూల గరిష్ఠ పరిమితుల అపీలు, అదనపు భూమిని భూమిలేని దీనులకు పంచడమూ జరగాలి.

భూమిలేని వ్యవసాయ కార్మికులు దేశంలోని వివిధ వృత్తుల వారిలో అత్యధిక సంఖ్యాకులని, అందరికన్నా వీరు నిరుపేదలూ, అధిక దోపిడీకి గురి అవుతున్నవారూ అని గోపాలన్ అన్నారు. ఈ భూమిలేని వ్యవసాయ కార్మికులను సంఘటితపరచవలసిందిగా పార్టీ కార్యకర్తలను గోపాలన్ ఉద్బోధించారు.

పెకింగ్ - లాసా విమాన సర్వీసు

హాంకాంగ్, ఏప్రిల్ 20

టిబెట్ ముఖ్యపట్టణం లాసా నగరానికీ, చైనా రాజధాని పెకింగ్ నగరానికీ మధ్య వైమానిక విమాన సర్వీసులు ఇటీవలనే ప్రారంభించారని 'నవచైనా' వార్తాసంస్థ తెలిపింది.

ఆశ్రయ మివ్వబడిన టిబెటన్ల కార్యకలాపాలపై ఆంక్షలు

రాజ్యసభలో ప్రధాని నెహ్రూ వివరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 20

ఇతర దేశాలతో చిక్కులు తెచ్చిపెట్టే విదేశీయుల కార్యకలాపాలపై ఆంక్షలను విధించే హక్కు ప్రతిదేశానికీ గలదని నేడు రాజ్యసభలో ప్రధాని నెహ్రూ మన దేశంలో దలైలామా కార్యకలాపాలను గురించి వచ్చిన ప్రశ్నలకు సమాధానమిస్తూ తెలియజేశారు.

(మరికొన్ని ప్రశ్నలకు శ్రీ నెహ్రూ యిచ్చిన సమాధానాలను నిన్నటి సంచికలో యిచ్చాం-సం.)

టిబెట్ శాంతికాముకులు తమ అభిప్రాయాలను వెలిబుచ్చేందుకు స్వేచ్ఛనివ్వాలని డాక్టర్ కుంజ్రూ అన్న విషయాన్ని పురస్కరించుకొని ప్రధాని నెహ్రూ ఇంకా యిలా అన్నారు:

దలైలామా లేజ్ పూర్‌లో ఒకప్రకటన చేశారు. ఆయన అలా ప్రకటన చేయడానికి మనం ఎలాంటి ఆక్షేపెట్టలేదన్న విషయం సభవారికి తెలిసిందే. దలైలామా బాధ్యతగల వ్యక్తి. ఆయన బాధ్యతతోనే వ్యవహరిస్తున్నారు. కాని యింకా ఇతరులున్నారు. వారేలా వ్యవహరిస్తారో మనకు తెలియదు. ఇతర దేశాలతో మనకు చిక్కులు తెచ్చిపెట్టే విదేశీయుల కార్యకలాపాలను పరిమితి చేయడానికి మనకు హక్కున్నది. అయితే వారి కార్యకలాపాలపై యెంతవరకు ఆంక్షలను విధించాలన్న విషయం అప్పటిపరిస్థితులనుబట్టి ఆధారపడి వుంటుంది.

అంతకుముందు డాక్టర్ కుంజ్రూ ఒక ప్రశ్న వేస్తూ ఇంగ్లండులో రాజకీయ ఆశ్రయం ఇవ్వబడినవారికి తమ అభిప్రాయాలను ప్రచారం చేయుటకు అవకాశం యిస్తున్నారుగదా అని అడిగారు.

అందుకు శ్రీ నెహ్రూ జవాబిస్తూ దీని విషయంలో ఖచ్చితంగా ఏమీ చెప్పలేమన్నారు. అభిప్రాయప్రకటన స్వేచ్ఛ కొంతవరకు ఇవ్వబడుతుంది. కొన్ని సందర్భాల్లో యివ్వబడదు అని తెలిపారు.

శ్రీ యమ్. హెచ్. సామ్యూల్ మనం రాజకీయ ఆశ్రయుల యిచ్చిన టిబెటన్లు భారతదేశంతో వైనాకు గల స్నేహసంబంధాలకు ఇబ్బంది కలుగకుండా ప్రవర్తించగలమని హామీ యిచ్చారా?

శ్రీ నెహ్రూ: ఇబ్బంది కలిగించరనే మనం అనుకొంటున్నాం.

బ్యాంకుల జాతీయానికి మొరార్జీ వ్యతిరేకత

న్యూఢిల్లీ, ఏప్రిల్ 20

బ్యాంకులను జాతీయంచేస్తే, వాటిలో డిపాజిట్లు (వ్యక్తులు, కంపెనీలు బ్యాంకుల్లోపాచే మొత్తాలు) హెచ్చడానికి మారు తగ్గిపోవచ్చునని లోక్‌సభలో బడ్జెట్ పద్దులపై జరిగిన చర్చకు సమాధానమిస్తూ ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ దేశాయి అన్నారు.

అందువల్ల దేశానికి లాభకరం కాని, ఉపయోగకరం కాని "కొత్త పరిస్థితి ఏర్పడుతుంది" అని అన్నారు.

పరపతిని కంట్రోలు చేయడానికి రిజర్వ్ బ్యాంకుకు గల అధికారాన్ని అది చక్కని పద్ధతిలో వినియోగించిందనీ, దేశంలో బ్యాంకింగ్ పద్ధతి, పరపతి వ్యవస్థ సక్రమంగా కొనసాగుతూవుండటమే ఇందుకు కారణమనీ అన్నారు.

భారత ప్రభుత్వం దేశంలోనూ విదేశాలలోనూ ఎక్కువగా ఋణాలు సేకరిస్తున్నదని విమర్శించే వారికి సమాధానం చెప్పుతూ దేశ ఆర్థిక వ్యవస్థను అభివృద్ధిపరచాలంటే విదేశాలలో ఋణాలు సేకరించక తప్పదని అన్నారు. కాంగ్రెసు ప్రభుత్వం దేశాన్ని దివాళా తీయిస్తున్నదని విమర్శించిన కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ ప్రభాత్ కార్‌కు సమాధానం చెప్పుతూ శ్రీ మొరార్జీ ఇలా అన్నారు:

"మన దేశానికి గల వనరులతోనే దేశాన్ని అభివృద్ధిపరచడం అసాధ్యం. ఇతర దేశాల్లో అప్పుచేసి డబ్బు తీసుకొని రావాలి. ఈ డబ్బును సక్రమంగా, అధికోత్పత్తికి వినియోగిస్తే, అందువల్ల వచ్చే అదనపు ఆదాయంతో విదేశాల్లో చేసిన ఋణాలు తీర్చవచ్చు. మనకు విదేశాల్లో మంచి పరపతి వుంది. ఇతర దేశాలు తామాలెచ్చుకొన్న అప్పులు చెల్లించలేక పోవచ్చు. కాని భారతదేశం ఎన్నడూ అప్పు తీర్చకుండా పోలేదు. ఇక ముందుకూడా మనం అప్పులు ఖచ్చితంగా చెల్లిస్తామనిహామీయిస్తున్నాను. మా చేతిలో అధికారమున్నన్నాళ్ళు ఇలా జరిగి తీరుతుంది. తమ దేశం సంగతి గురించే ఆలోచించేవారి చేతికి అధికారం వస్తే మనల్ని దేవుడే రక్షించాలి. కాని అధికారం అలాంటివారి చేతికి రావడం ఎన్నటికీ జరుగదు" అని అన్నారు.

దక్షిణ భారత హిందీ ప్రచారసభ, మద్రాస్

రాష్ట్రభాషా ప్రవీణ ఫలితాలు

మద్రాసు, ఏప్రిల్ 21

1959 ఫిబ్రవరిలో జరిగిన రాష్ట్రభాషా ప్రవీణ పరీక్షలలో ఈ క్రింది అభ్యర్థులు ఉత్తీర్ణులయ్యారు

ప్రాచీన పద్యభాగం

6 28 నుండి 27 29 37 38 45 46 60 నుండి 63 66 79 91 105 07 19 23 49 50 51 53 54 61 66 నుండి 70 72 73 74 76 నుండి 81 83 నుండి 86 88 నుండి 94 205 18 70 74 85 89 92 93 95 నుండి 304 06 07 10 11 13 14 16 17 21 46 47 48 55 56 67 68 80 405 19 27 51 53 63 72 73 92 95 96 97 99 నుండి 502 10 11 13 నుండి 27 29 41 45 52 57 66 67 68 70 86 88 621 34 40 46 48 51 58 64 66 75 76 78 79 92 96 98 704 13 14 81 నుండి 84 86 నుండి 60 63 65 66 95 99 నుండి 802 10 13 14 21 22 33 45 53 62 65 72 93 97 99 910 11 12 14 15 17 19 21 29 30 37 41 42 45 51 56 62 65 1010 36 37 51 64 69 నుండి 73 76 96 97 1116 19 29 35 36 37 39 నుండి 46 49 నుండి 56 58 59 60 62 69 70 77 నుండి 90 99 1201 06 16 25 36 46 59 75 82 83 84 88 1302 05 11 24 30 35 37 40 42.

ఆధునిక పద్యభాగం

2 11 33 40 43 68 72 89 109 13 23 31 32 34 41 46 56 57 68 75 76 87 97 223 36 38 84 89 94 99 305 10, 21 49 62 65 71 74 77 80 88 89 90 92 93 94 99 401 08 12 14 16 17 19 24 34 నుండి 37 51 52 64 71 74 99 500 21 34 36 48 53 62 64 76 77 83 86 91 605 10 41 46 51 57 61 66 78 80 84 నుండి 88 91 92 714 18 27 30 31 48 59 70 72 75 79 83 84 87 90 91 92 802 03 05 06 08 16 19 20 30 51 57 63 86 87 88 92 95 901 03 నుండి 03 13 20 24 29 32 36 37 38 49 52 54 62 65 66 69 71 78 81 82 84 85 86 88 90 92 1026 51 56 61 66 68 74 75 82 83 85 91 నుండి 95 1101 14 23 నుండి 27 65 71 72 73 91 95 98 1203 14 నుండి 18 20 21 31 32 33 35 39 49 52 53 నుండి 65 67 77 80 86 91 97 99 1301 24 27 33 34.

హిందూస్తానీ సాహిత్యం

6 15 20 33 36 38 41 48 51 54 57 నుండి 63 65 73 79 91 95 98 113 14 15 23 26 35 39 49 51 53 54 56 57 59 61 62 64 65 నుండి 70 72 నుండి 76 79 80 81 83 నుండి 93 98 201 04 05 09 11 13 14 16 17 18 20 21 23 26 27 31 32 33 41 46 48 59 నుండి 63 65 70 75 85 86 90 92 93 94 96 నుండి 314 16 17 19 23 24 26 29 31 45 47 48 49 64 77 80 83 97 98 99 414 28 29 31 48 54 నుండి 59 66 79 88 500 02 24 26 28 30 45 49 78 79 95 97 616 34 37 68 77 702 13 నుండి 16 23 33 నుండి 37 39 నుండి 45 47 నుండి 55 58 60 61 64 65 68 నుండి 71 79 85 88 811 నుండి 16 25 31 36 45 62 67 69 70 71 74 76 95 901 03 04 06 22 26 37 62 64 65 78 1015 17 23 33 51 73 74 83 90 1110 18 29 36 39 41 నుండి 45 49 50 51 54 నుండి 57 59 76 78 79 81 84 88 89 90 1205 07 08 09 17 23 26 నుండి 29 39 56 60 63 66 68 81 84 87 89 97 1301 06 09 10 16 18 నుండి 21.

ప్రాదేశిక భాషలు

1 4 12 21 నుండి 30 35 43 46 49 55 68 70 75 78 80 83 91 93 100 03 16 19 23 24 34 37 40 50 నుండి 58 55 98 205 07 12 24 25 30 31 36 38 45 46 50 59 నుండి 63 66 75 83 84 333 34 36 37 38 56 63 64 67 68 71 72 75 78 86 95 403 09 16 17 19 20 39 41 51 53 54 56 59 75 76 91 నుండి 94 96 నుండి 99 504 08 నుండి 12 14 15 16 18 నుండి 26 33 35 44 47 50 52 61 63 64 65 67 నుండి 70 82 85 603 31 43 48 50 51 52 55 64 65 69 70 71 79 80 91 93 94 96 97 99 701 04 14 20 24 26 29 69 70 72 74 నుండి 77 80 803 05 17 18 24 37 47 56 66 67 71 73 75 79 నుండి 82 89 94 98 900 15 17 18 40 44 45 50 58 59 62 70 79 85 97 1005 35 51 57 65 74 76 92 96 97 1100 10 12 15 17 19 30 35 నుండి 38 41 నుండి 53 67 70 1210 48 53 58 59 60 65 66 67 78 83 97 1301 03 05 08 09 20 28 32 35 37 40 41 42

సమాజ విజ్ఞానం

2 3 18 52 63 68 74 75 76 79 80 94 123 24 26 36 41 42 49 66 నుండి 69 72 73 74 76 77 79 నుండి 84 86 నుండి 93 99 200 04 05 08 13 నుండి 18 20 21 47 48 53 72 92 నుండి 303 05 నుండి 08 10 నుండి 14 17 19 26 44 66 80 98 414 55 56 57 60 69 78 505 29 37 40 47 49 58 61 71 72 74 75 81 84 86 610 16 31 40 70 82 90 98 712 14 17 25 33 నుండి 38 41 47 48 50 52 నుండి 55 57 నుండి 61 64 నుండి 67 88 93 98 812 14 నుండి 17 25 40 42 45 54 61 67 69 నుండి 72 87 905 06 09 16 25 32 38 40 57 80 94 96 1001 02 05 06 13 15 నుండి 18 20 21 23 24 28 నుండి 31 37 38 39 41 43 46 50 51 52 59 66 నుండి 72 77 81 87 96 99 1101 03 10 12 18 22 33 39 నుండి 42 44 నుండి 52 54 నుండి 60 65 68 77 78 80 నుండి 91 93 1207 09 13 14 15 17 18 20 37 39 41 50 51 55 56 58 60 72 77 81 86 97 99 1300 01 10 నుండి 16 18 నుండి 21 34.

భాషా విజ్ఞానం

20 23 నుండి 26 29 31 40 42 48 46 48 64 88 89 123 47 48 62 92 233 52 56 59 62 65 72 90 94 96 303 51 64 76 80 82 85 88 89 92 93 409 15 19 30 33 48 76 91 93 97 533 35 42 57 81 90 93 603 21 26 40 42 49 50 58 60 63 67 68 69 79 84 నుండి 87 90 712 14 6 18 24 25 28 61 90 నుండి 93 817 21 23 29 30 32 40 41 46 47 59 65 74 95 924 25 30 32 33 37 39 45 47 49 52 53 54 65 66 78 80 84 85 86 88 91 94 97 98 1003 13 16 26 51 61 68 75 91 92 94 95 99 1101 07 11 14 18 24 నుండి 28 40 41 65 71 72 73 75 77 81 94 98 1201 06 11 20 29 30 33 34 44 53 54 61 66 79 82 87 89 90 99 1306 24 26.

రాష్ట్రభాష విశారద (పూర్వార్ధ, ఉత్తరార్ధ) ఫలితాలు ఏప్రిల్ 23వ తేదీ పత్రికలలో ప్రకటించబడతాయి.

మధుర మునిసిపల్ కౌన్సిల్ వైస్‌చైర్మన్‌గా శ్రీ టి. దేవసహాయం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

జంట నగరాల్లో నిరుద్యోగం

నివారణకు రాష్ట్రకాంగ్రెసు కమిటీ పథకం

హైదరాబాద్, ఏప్రిల్ 21

జంట నగరాలలోని నిరుద్యోగ తీ

కడప హోటల్ వర్కర్ల సమావేశం

కడప, ఏప్రిల్ 20

మొన్న కడప హోటల్ వర్కర్స్ యూనియన్ కార్యవర్గ సమావేశం యిటీవల ఉపాధ్యక్షులు శ్రీ వి. శ్రీనివాసులు రెడ్డిగారి అధ్యక్షతను జరిగింది. కార్యదర్శి శ్రీ జె. వి. సుబ్బన్నగారు యూనియన్ కార్యకలాపములను గురించి వివరించిన పిమ్మట అధ్యక్షులు శ్రీనివాసులురెడ్డిగారు మాట్లాడుతూ హోటలు యజమానుల చర్యలను నిరసించుతూ, వర్కర్లు విశేషత్యంగా మెలగాలన్నారు.

తర్వాత దినుకు తీర్మానాలు చేశారు. వర్కర్ల జీతాలు హెచ్చించి, సెంట్రల్ పద్ధతిని పరిమితంగా వుంచి కర్వీసు పొందిన వర్కర్లందరిని పర్మినెంటు చేయాలి. యూనియన్ కార్యకర్తలు శ్రీ నారాయణ, నాగిరెడ్డి, దస్తగిరిగార్లను వెంటనే ఎనిలో చేర్చుకోవాలి కన్సల్టేటివ్ కమిటీని నిర్మించి హోటల్ స్టాండింగు ఆర్డర్సు ప్రకటించాలి. ఈ విషయమై లేబర్ యాక్ట్ పెద్దగారితో సంప్రతించిన పిమ్మట కోర్కెల సాధనకు యూనియన్ కార్యకర్త విశాఖపట్నం దీక్ష సాగించాలని కూడా తీర్మానించారు.

రేడియో

గురువారం ఏప్రిల్ 23

విజయవాడ

ఉదయం: 6-30 సుప్రభాతం; 6-35 వాద్యసంగీతం; 6-40 భక్తి రంజని; 7-0 వి. వార్తలు; 7-15 కంఠంపాటి ఏడుకొండలు. నాదస్వరం, 7-45 సంగీతశిక్షణ; మధ్యాహ్నం: 12-30 గ్రామసంగీతము; 1-0 కార్మికులకు; 1-30 ఆకాశవాణి కళాగ్రుంపు; 1-50 వి. వా.; సాయంత్రం: 6-0 స్థానిక ప్రకటనలు; 6-15 గ్రామస్థులకు; 7-0 వి. వా; 7-15 గ్రామస్థులకు; 7-30 బళ్ళారి రాఘవ - ప్రసంగం (హైద్రాబాదునుండి రేలే); 7-40 విరాడు సంగీతం, 8-40 గాత్రసంగీతం; 9-15 బృందగానం; 9-30 అఖిలభారత రూపక కార్యక్రమము (మద్రాసునుండి రేలే); 10-30 సమాప్తి.

హైదరాబాద్ - బి

ఉదయం: 6-30 సుప్రభాత్; మధ్యాహ్నం: 12-30 యస్. ఎస్. మహాదేవన్, 1-0 కార్మికులకు; 2-10 శాస్త్రీయసంగీతం; సాయంత్రం: 6-0 స్థానిక ప్రకటనలు; 6-15 గ్రామస్థులకు; 7-0 వి. వా; 7-15 గ్రామస్థులకు; 7-30 బళ్ళారి రాఘవ - స్థానం వరసింహారావు (ప్రసంగం); 9-15 బృందగానము (విజయవాడనుండి రేలే); 9-30 అఖిలభారత రూపక కార్యక్రమము (మద్రాసునుండి రేలే); 10-30 సమాప్తి.

బజారు ధరలు

విజయవాడ, ఏప్రిల్ 21

[మధ్యాహ్నం గం 1 వరకు]

అగారం ధరలు

మేలి రకం	క్వింటాలు	122 8 0
	తూకం	122 0 0
	సరకు	78 8 0
కొండి:	100 కుంపటులు	202 8 0
	కుంపటి	2 1 0

ధాన్యం ధరలు

24 పౌండు	క్వి	29 0 0
కంకిపన్నాలు		27 0 0
12 పౌండు		26 8 0
అక్కిబియ్య		25 0 0
కనుకు		25 8 0

నియ్యం ధరలు

24 పౌండు	క్వి.	69 0 0
కంకిపన్నాలు		64 0 0
12 పౌండు		66 0 0
అక్కిబియ్య		60 0 0
కనుకు		61 0 0

అవరాల ధరలు

మినుములు 240 పా		57 0 0
కందులు		55 8 0
పల్లిపప్పులు		61 0 0
పచ్చిపెసలు 280		64 0 0
పచ్చిపెసలు (పెట్టిది)	50/	60 0 0
పెసరపప్పు రేటాలి		54 0 0
,, (పంబాళి)		50 0 0
శనగలు 25కేంద్రాలు	49/	55 0 0
ఉలవలు		38 8 0
ఆముదాలు		44 8 0
పంచదార (వుయ్యూరు)		111 8 0
కొబ్బరిబొమ్మ దళ్ళా		37 4 0
వెల్లుల్లి తూకము		10 0 0
వెల్లుల్లి రుబ్బుకు	6-0-0	8 8 0
మిర్చి ,,	17-0-0	23 0 0
పసుపు ,,		1 10 0
చింతపండు ,,	7-0-0	12 0 0
పత్తిలకుబాలు ,,		65 8 0
పేరుకోసిన పత్తి 177 పా		
బద్దయ్య పేట		65 8 0
కోటాల		67 0 0
తూకి పత్తి		18 14 0
కోడ్ 160 పౌండు		22 0 0
కొబ్బరికాయలు 2000		
	215-0-0	227-0-0
కుంపటి 100		98 4 0
పిలా పార్వతి		86 0 0
తవుడు		12 0 0
		18 0 0

విద్యా సమస్యలపట్ల ఆంధ్ర ప్రభుత్వ వైఖరి

నియంతృత్వ ధోరణిలో వుందని విద్యార్థి ఫెడరేషన్ విమర్శ

గుంటూరు, ఏప్రిల్ 19

విద్యార్థుల సమస్యలపట్లనేమి, విద్యాభివృద్ధిపట్లనేమి ఆంధ్ర ప్రభుత్వం అవలంబిస్తున్న వైఖరి కాలానుగుణంగా లేకపోవటమేగాక, నియంతృత్వ ధోరణిలో కొనసాగుతున్నందుకు విద్యార్థి ఫెడరేషన్ తీవ్రంగా విమర్శించి, తన ఆందోళనను వ్యక్తపరచింది.

ఆంధ్రరాష్ట్ర విద్యార్థి ఫెడరేషన్ కార్యవర్గ సమావేశం తేదీలు 11వ తేదీన గుంటూరులో శ్రీ వి. యస్. రాజాగారి అధ్యక్షతను జరిగింది.

ఈ దినుక తీర్మానాలు చేశారు:

శ్రీ కళా వెంకట్రావు, శ్రీ కొలే నారాయణరావుగార్ల అకాలమరణానికి తీవ్ర సంతాపం ప్రకటించారు.

ఆంధ్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన విద్యావిధానాన్ని నిరసిస్తూ ఈ దినుక తీర్మానం చేశారు.

"ఆంధ్రప్రభుత్వం విద్యావిధానంపై చేసిన ప్రకటన విద్యార్థిమూలంలోనికి ఆందోళన పరచగలదు.

సెకండరీ విద్యాదశలో ప్రతి స్కూలుకు ఒక తల్లిదండ్రుల కమిటీని చేసి, ఆ కమిటీద్వారానే విద్యార్థులు తమ కోర్కెలను తెలియపరచుకోవాలని ప్రకటించింది. తల్లిదండ్రుల కమిటీలను ప్రతి హైస్కూలులో నిర్మాణం చేయటం చాలా సంతోషకర విషయమే. దానికి విద్యార్థులంతా బాగా కృషి చేయాలి.

కాని, విద్యార్థులు వేరుగాగాని, రాజకీయ పార్టీలద్వారాగాని, ప్రభుత్వానికాయలకుగాని రాయబారాలు నడపరాదని, గమనించాలని ఆందోళన చేయడం కూడదని, ఒకవేళ విద్యార్థులు అలా ఆందోళనకిస్తే విద్యాలయాలనే మూసివేస్తామని ప్రకటించటం నియంతృత్వంగిస్తే వేరుగాదు.

ఈ మధ్య ప్రభుత్వం తెస్తున్న సంస్కరణలు చూస్తే విద్యారంగంపై ప్రభుత్వం తన గుత్తాధికారాన్ని సెలకొల్పుకోవడానికి ప్రయత్నిస్తున్నదని తేటతెల్లమవుతున్నది.

విశ్వవిద్యాలయాలు స్వతంత్రంగా నడిపే హక్కును ప్రభుత్వం అపహరించింది. దానిపై విద్యాభిమానులు, విద్యార్థులు, రాజకీయపార్టీలు ఆందోళన చేస్తాయి. కాని ప్రభుత్వం తెస్కాకే యకుండా తన పెంపుడైనికిని అమలుపరచింది. ఆ విధంగా విద్యారంగంలో ప్రభుత్వం తన గుత్తాధికారానికి పునాదులు వేసుకొంది.

ప్రస్తుతం ప్రభుత్వం చేసిన ఈ ప్రకటన ద్వారా సెకండరీ దశలో విద్యార్థులకు తమ స్వాతంత్ర్యమైన హక్కులను ప్రకటించుకోవడానికి హక్కులేకుండా చేస్తున్నది.

నేడున్న విద్యావిధానం విద్యార్థులకు ఆకర్షించలేకపోతున్నదని, సమాజాభివృద్ధికి ఏవిధంగానూ దోహదకారి కాలేకపోతున్నదని ప్రతి ఒక్కరికీ తెలుసు. కాబట్టి కనీసం విద్యార్థులపై అదనపు భారాలు పడుతున్నాయేగాని, విద్య అందుబాటులో రావటంలేదు. నియమించిన కమిటీలన్నీ చెప్పుకున్నా, లోపభూయిష్టమైన కక్షిణావిధానమైనా మార్చడంలేదు. పుస్తకాలు సకాలంలో అందించబడటంలేదు. స్థాయికి మించిన పోర్షనులు, పోర్షన్లలో తేనిని పరీక్షలలో ప్రశ్నలు ఇవ్వటం, ఉపాధ్యాయులొరతి, భవనాల కొరత మొదలగునవి ఎన్నో వున్నాయి. సెకండరీ విద్యాక్రమమన్ చెప్పిన మార్పులన్నైనా అమలుపర్చటంలేదు. ఇంత అంధకారంగా వుంది విద్యారంగం. అందుచేతనే గత నాలుగు సంవత్సరాల విద్యార్థుల సంఖ్యను తీసుకొంటే సెకండరీదశలో విద్య ఏవిధంగా పడిపోయిందో స్పష్టమవుతుంది.

పై విషయాలపై నిర్దిష్టమైన కార్యక్రమం ఏదీ తీసుకోకుండా, విద్యను కూడా ఒక వ్యాపారంగా చూచుకుంటూపోతూ, విద్యార్థులు ఆందోళన చెంతకాదని కులపోల నిర్వహించటం ఏప్రజాస్వామ్య ప్రభుత్వానికి తగని పని.

విద్యార్థులకు యూనియన్ల నేర్పాటు చేసి, వాటిద్వారా తమ సమస్యలను పరిష్కరించుకోవాలని కోర్కెలు సీంజిపోయి, ఈ విధమైన ఆంక్షలు పెట్టటం తగనిపని. ప్రజాస్వామ్య యుగంలో విద్యార్థులపై ఆంక్షలు విధించటం, ఆంధ్రప్రభుత్వ నిరంకుశత్వానికి చిహ్నాయాత్రమే.

ఇప్పటికైనా వెంటనే తమ ప్రకటనను ఉపసంహరించుకొని, విద్యార్థులు నే డెదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి, యూనియన్ల నిర్మాణానికి తోడ్పడి, వాటిని ప్రజాస్వామ్యయుతంగా నిర్వహించటం నేర్పి, బాధ్యతగల భావిపౌరులుగా తయారుచేయమని ఆంధ్రప్రభుత్వాన్ని కోరుతున్నాము. లేకపోతే ఎలాంటి నిర్లక్ష్యాలు చేయటం బాధ్యతగల ప్రభుత్వానికి తగదని హెచ్చరిస్తున్నాము.

విద్యార్థులు, విద్యాధికులు, విద్యార్థులకు జరుగుతున్న ఈ అన్యాయాన్ని ఖండించవలసిందిగా కోరుతున్నాము.

తర్వాత మరికొన్ని తీర్మానాలు చేశారు. వాటి సారాంశమిది

ఇటీవల జరిగిన యూనివర్సిటీ పరీక్షలలో, మ్యూజిక్ సైన్సుల పరీక్షలలో అనేక ప్రశ్నాపత్రాలలో ఆయా తరగతులు స్థాయిమించిన ప్రశ్నలుండటం కంటి అవగతకలకు పరిహారంగా విద్యార్థులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించాలని కోరారు.

పరీక్షలలో విద్యార్థులు కాపీ చేయడం, ఉపాధ్యాయులపై దాడి చేయడంకంటే చెడుపుపాటి సంఘటనలపట్ల ఆందోళన ప్రకటించారు.

వివిధ సంస్థలలో కలసి ఏప్రిల్ 24 న 'వలస వ్యతిరేకదినోత్సవం' జరిపి స్వాతంత్ర్య సాధనకోసం త్యాగాలు చేస్తున్న వివిధ దేశాల యువజనులతో సంఘీభావాన్ని ప్రకటించవలసిందిగా కోరారు.

కచ్చే విద్యా సంవత్సరం నుండి గుంటూరులో పోస్టు గ్రాడ్యుయేటు తరగతులు ప్రారంభించవలసిందిగా కోరారు.

వివిధ పట్టణాలలో కచ్చే విద్యా సంవత్సరం నుండి రాత్రి కళాశాల తరగతులు ప్రారంభించవలసిందిగా కోరారు.

కాలేజు సంవత్సరాల ఆవశ్యకతను రద్దుచేయవలసిందిగా కోరారు.

మాతృభాషలో ఉన్నత విద్యా బోధనకు చర్యలు తైకొంటున్న మద్రాసు ప్రభుత్వాన్ని అభినందించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ విషయంలో ఇంగితరకు ఎలాంటి కృషికి పూనుకోనందుకు విచారం వెలిబుచ్చుతూ, తక్షణమే చర్యలు తైకొనవలసిందిగా ఆంధ్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ప్రదేశ్, జిల్లా, తాలూకా స్థాయిలలో జరుగు విద్యార్థి - యువజనోత్సవాలను జయప్రద మొనర్చుటకు విద్యార్థులంతా కృషిచేయాలని విజ్ఞప్తి చేశారు.

వివిధ గ్రామాలలో, పట్టణాలలో విద్యార్థులు కలిసి కృషిచేయాలని, రాత్రి పాఠశాలలద్వారా వయోజన విద్యాభివృద్ధికి పాటుపడాలని, స్థానికంగా జరిగే జాతీయపుపన్నుల్ రాణ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనాలని కోరుతూ తీర్మానించారు.

ఈ నెలలో విద్యార్థి కార్యకర్తలకు శిక్షణ తరగతులు నిర్వహించాలని కూడా తీర్మానించారు.

రేపల్లె తాలూకా యువజన మహాసభ

రేపల్లె, ఏప్రిల్ 18

గుంటూరుజిల్లా రేపల్లె తాలూకా 5వ యువజన మహాసభ ఏప్రిల్ 15, 16 తేదీలలో పెల్లూరులో జరిగింది. సుమారు 20 గ్రామాల నుండి 45 మంది ప్రతినిధులు మహాసభకు హాజరయ్యారు. మహాసభకు శ్రీ వాసిరెడ్డి భాస్కరరావుణ, శ్రీ అద్దంకి రెడ్డయ్య, శ్రీ పి. హెచ్. వెంకటేశ్వరరావుగార్లు అధ్యక్షవర్గంగా ఎన్నికయ్యారు. శ్రీయుతులు పాతూరి లక్ష్మీపతి, నర్రా వెంకటేశ్వరరావు, పమిడిముక్కల రాఘవయ్య, రాజపోలు రామారావు, నూతుల్లా వేగన్నలను సారథ్య సంఘముగా ఎన్నుకొన్నారు.

ఆహ్వాన సంఘాధ్యక్షులు శ్రీ పమిడిముక్కల రాఘవయ్యగారు ప్రతినిధులకు స్వాగతం చెప్పారు. ఆంధ్రప్రదేశ్ యువజన సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ వాసిరెడ్డి సత్యన్నారాయణగారు ప్రతినిధుల సమావేశాన్ని ప్రారంభించుతూ, యువకులు రాత్రి పాఠశాలలద్వారా నిర్జాక్షరత్వ నివారణకు కృషి చేయాలని, సాంఘిక దురాచారములను నిర్మూలించేందుకు ముందు కురావాలని, బ్లాక్ మార్కెటియాలపై బ్లాక్ వారిమండి సహాయం పొంది వైద్యానికి పరిశోధనలు సమకూర్చుకొనుటకు, రాత్రి పాఠశాలలు ప్రారంభించుటకు, యువజన సంఘాలు కృషిచేయాలని ఉద్బోధించారు. ఇంకా కాకుండా యువజన సంఘ కార్యకర్తలు గ్రామాలలోని యువకులను విద్యావంతులు గ్రామ సేవా సౌభాగ్యానికి పాటుపడాలని కోరారు.

రాత్రి వైద్యానికి పోటీలను అధ్యక్షులు శ్రీ జాలిగుంట శివరామకృష్ణగారు ప్రారంభించారు. శ్రీ వాసిరెడ్డి సత్యన్నారాయణగారు ప్రసంగించారు. శ్రీ వాసిరెడ్డి సత్యన్నారాయణగారు ప్రసంగించారు. సభకు సుమారు 8000 మంది వచ్చారు.

16 వ తేదీ ఉదయం తిరిగి ప్రతినిధుల సమావేశం ప్రారంభమైంది. తాలూకా కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ లక్ష్మణరావు, తాలూకా భారత సేవక్ సమాజ్ కన్వీనర్ శ్రీ పరుచూరి వెంకటరత్నం, శ్రీ జాలిగుంట శివకామకృష్ణగార్లు మాట్లాడిన తరువాత తాలూకా యువజనసంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ పాతూరి లక్ష్మీపతిగారు నివేదికను ప్రవేశపెట్టారు. దాన్ని చర్చించి కొన్ని తీర్మానాలలో ఆమోదించారు.

అనంతరం అధ్యక్షులుగా శ్రీ నర్రా వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా శ్రీ ఉప్పుల ధనంజయరావు, శ్రీ కెడం కృష్ణయ్యగార్లు; ప్రధాన కార్యదర్శిగా శ్రీ పాతూరి లక్ష్మీపతి; సహాయ కార్యదర్శిగా శ్రీ మాయల్లూచేగ్, సభ్యులుగా శ్రీయుతులు జి. విశ్వనాథం, వి. పోతురాజు; వై. రామయ్య; పరుచూరు వెంకటరత్నం; కె. మార్కన్న, పి. వెంకటసుబ్బయ్య; ఏ. వెంకటస్వామిగార్లను ఎన్నుకొని, తరి విషయంపై కోటా చేసుకొనుటకు కార్యవర్గానికి అధికారమిచ్చారు.

విద్యార్థుల ఇళ్ళట్టులను ప్రభుత్వానికాగాని, రాజకీయపార్టీలకుగాని తెలపకూడదని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేసిన నిరంకుశ ఉత్తర్వులను నిరసిస్తూ, తాలూకా ముఖ్యకేంద్రమైన రేపల్లెలో కళాశాల నిర్మాణానికి పూనుకోవలసినదిగా తాలూకా ప్రజలకు విజ్ఞప్తిచేస్తూ, రేపల్లెలో అన్ని మూడవ కేంద్రాన్ని యేర్పాటు చేయాలని తీర్మానాలు చేశారు.

రాత్రి 9 గంటలకు బహిరంగసభ జరిగింది. శ్రీ నర్రా వెంకటేశ్వరరావుగారు అధ్యక్షత వహించారు. ఆంధ్రప్రదేశ్ యువజన సమాఖ్య అధ్యక్షులు శ్రీ జి. వి. నారాయణరావుగారు కేంద్రీయ పరిస్థితులు, తన రష్యాపర్యటన అనుభవాలను గూర్చి ప్రసంగించారు. తాలూకా యువజనసంఘ కార్యదర్శి పాతూరి లక్ష్మీపతి మహాసభలో చేసిన నిర్ణయాలను, తీర్మానాలను వివరించారు. వైద్యానికి పోటీలలో గెలుపొందిన వారికి శ్రీ పి. లక్ష్మణరావుగారు బహుమతులిచ్చారు.

ప్రజల సొమ్ము మంచినీళ్ల ప్రాయం

రైల్వేల్లో దుబారా

ఖర్గపూర్, ఏప్రిల్ 20

ఇటీవల ఖర్గపూర్ "పబ్లిక్ అకౌంట్స్ కమిటీ" (రైల్వే ఆడిట్ శాఖల సంఘం) అధ్యక్షుడు ఒక 'విశాఖాసార్' జరిగింది. రైల్వే స్థలంలో, రైల్వే కనివారి ద్వారా, రైల్వే ఆస్తిలో, రైల్వేలకు దాదాపు రు 50,000 ల ఖర్చు చేయలేదని కొందరి కాలక్షేపంకోసం, మనోరంజన కోసం, జరిగిన ఈ 'మిరాబాజార్' (విలాసదీధి) పట్ల ప్రజలు, ముఖ్యంగా అధిక జీతాలకోసం పోరాడుతున్న రైల్వే కార్మికులు ఏకగ్రీవంగా నిరసిస్తున్నారు. అనేక పత్రికలు కూడ ఈ విషయాలను విమర్శించాయి. అయితే దీనివల్ల రైల్వే అధికారవర్గం ఎవరినీ శిక్షించినట్టు లేదు. ఈ రైల్వే వారు ఏప్రిల్ 10 నుండి 16 వరకు జరిపిన 'రైల్వేవారం' సందర్భంలో మళ్ళా ఇలాటివి జరిగాయని, అక్కడ త్రాగుడు, జూదం కూడ జరిగినవని తెలియవచ్చింది.

పెదవేగిరాల యువజన సంఘం

పెదవేగిరాల, ఏప్రిల్ 19

గన్నవరం తాలూకా పెదవేగిరాల గ్రామంలో 17వ తేదీన శ్రీకట్టా బ్రహ్మారెడ్డిగారి అధ్యక్షతను గ్రామ యువజన సంఘ సర్వసభ్య సమావేశం జరిగింది. 42 మంది హాజరైనారు. కళాపుర్వ్యాణంలో మా, గ్రామాభివృద్ధి కార్యక్రమాలలో మా యువకుల బాధ్యతలను గురించి కృష్ణాజిల్లా యువజన సంఘ కార్యదర్శి శ్రీ చిట్టిసేని జాన్దానరావుగారు మాట్లాడారు. తదనంతరం శ్రీగుంటక వేరిరెడ్డిగారు అధ్యక్షులుగాను, శ్రీ ఛీమవరపు కోటిరెడ్డిగారు కార్యదర్శిగాను, ఈరి 11 మందితో ఒక కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. గ్రామ సంఘం ఆఫీసు వెంటనే తెరవటానికి, 5 దినపత్రికలు, 6 వారపత్రికలు తెప్పించటానికి నిర్ణయించారు.

తెలంగాణా పంచాయితీ ఎన్నికలు :

సిద్ధిపేట తాలూకాలో కమ్యూనిస్టుల విజయం

సిద్ధిపేట, ఏప్రిల్ 18

సిద్ధిపేట తాలూకాలో రామునిపేట, చిక్కలపురం, ఎల్లారెడ్డిపంచాయితీలోని అన్ని సీట్లకు కమ్యూనిస్టు అభ్యర్థులు పోటీలేకుండా ఎన్నికయ్యారు.

నర్సాపురంలో 5, మేడిపల్లిపురంలో 3, తిప్పాపురంలో 1, మంగోలులో 1, రాజగోపాల్‌పేటలో 3, ఎర్రగడ్డ కిష్టాపురంలో 1, సీట్లను కమ్యూనిస్టు అభ్యర్థులు పోటీలేకుండా కైవసంచేసుకున్నారు. తక్కిన స్థానాలకు పోటీ చేస్తున్నారు.

కందుకూరు పంచాయితీ ఎన్నికలు

సింగరాయకొండ, ఏప్రిల్ 17

నెల్లూరుజిల్లా కందుకూరు మేజరు పంచాయితీ ఎన్నికలు ఏప్రిల్ 16 న జరిగినవి. గత 15 సంవత్సరాలుగా బోర్డును తమ సుత్తాధికారంగా పరిపాలిస్తున్న ముగ్గురు ఓడిపోయి, ఎక్కువమంది కొత్తవారు ఎన్నికయినారు. వారి వివరాలు:

శ్రీయుతులు వేదాల కృష్ణమూర్తి, తిరునగరిశెట్టి నరసింహం, ముప్పరాజు కోటేశ్వరరావు, గంధ్రకోట రామమూర్తి, మిట్టపల్లి రాధాకృష్ణయ్య, పుత్యాల్ పాల్సన్‌సాహెబ్, రామనాథం యల్లమండ, షేక్ భాషాసాహెబ్, దివి తిరుపతిస్వామి, దివి పిచ్చయ్య చౌదరి, కల్లూరి కొండయ్య చౌదరి, కట్టా జగన్నాథం (రిజర్వుడు)

పంచాయితీ ఉపఎన్నిక

పులుపేరు, ఏప్రిల్ 18

పులుపేరు తాలూకా పేలుమాయి గ్రామపంచాయితీ ఉపఎన్నికలో కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ మునిరెడ్డిగారు పోటీలేకుండా యెన్నికైనారు.

చెరుకూరు పంచాయితీ ఎన్నికలు

బాపట్ల, ఏప్రిల్ 20

బాపట్లతాలూకా చెరుకూరు గ్రామపంచాయితీ ఎన్నికలు 15 న జరిగినవి. క్రింది సభ్యులు ఎన్నికయ్యారు.

శ్రీయుతులు నెరుసు సీతారామయ్య, నెరుసు సుబ్బారావు, నాలి జాగయ్య, దాసి జాన్జి, కంచిపల్లి హనుమంతరావు, పొంతగట్ల వెంకయ్య, షేక్ రసీదుబాష్మన్, షేక్ ఉసేన్ సాహెబ్‌గార్లు.

ఉత్తర కొరియా రిపబ్లిక్ పార్లమెంటు అధ్యక్షుడు చోయియంగ్ కుమ్ ఈ సంవత్సరం ఆగస్టులో భారతదేశాన్ని సందర్శించుతారని తెలియవచ్చింది.

సంక్షిప్తవార్తలు

తుక్కూరు

తుక్కూరు 'శ్రీ కె. వి. ఆర్. బోర్డు హైస్కూలు' పూర్వపు సంఘ వార్షికోత్సవం అతి వైభవంగా జరుపబడింది.

శ్రీ ఎం. రాఘవయ్యగారు (డివిజనల్ ఇంజనీర్, హైకోర్టు, గుంటూరు) జాతీయ పతాకను ఆవిష్కరించారు.

డాక్టర్ టి. యస్. పాల్స్ (ప్రిన్సిపాల్, ఆంధ్ర క్రైస్తవ కళాశాల, గుంటూరు) అధ్యక్షతన సభ జరిగింది.

శ్రీ టి. లక్ష్మయ్య నాయుడు, మంగళగిరి; శ్రీ డి. వెంకట్రావు, డాక్టర్. కె. పద్మాకరరావు; శ్రీ కె. రాజబాబయ్య మున్నగువారలు ప్రసంగించారు.

డాక్టరు కె. జయప్రదాంజనేయులు బహుమతులు నిచ్చారు.

రాత్రి బాలబాలికలు 'కరుణామయి' 'బిడి' అను నాటికలను, అనేక విచిత్ర వేషములను ప్రదర్శించారు.

గోవాడ

గోవాడ శ్రీ పావులూరి వెంకయ్య నాదరి బోర్డు హైస్కూలు వార్షికోత్సవం తేదీ 15 వ తేదీ శ్రీ పి. రాధాకృష్ణమూర్తిగారి అధ్యక్షతన జరిగింది.

ప్రధానోపాధ్యాయుడు పాఠశాల నివేదికను సమర్పించారు. శ్రీ ఆవుల గోపాలకృష్ణమూర్తి, శ్రీ జి. వి. కృష్ణారావు, శ్రీ కోగంటి సీతారామాచార్యులుగార్లు ఉపన్యసించారు. శ్రీమతి పావులూరి బుల్లెమ్మగారు బహుమతులను పంచారు.

స్కూలు విద్యార్థులు హిందీ, తెలుగు భాషలలో నాటికలను ప్రదర్శించారు.

తురుమెళ్ల

తురుమెళ్ల హైస్కూలు పూర్వపు సంఘవార్షికోత్సవం ఏప్రిల్ 12 వ తేదీన డాక్టరు కె. వీరయ్యగారి అధ్యక్షతను జరిగింది.

శ్రీ ఎడ్లపాటి వెంకట్రావు, శ్రీ టి. రాజగోపాలఅయ్యంగార్, డాక్టరు ఉమామహేశ్వరరావు, డా॥ మాధవరావు, శ్రీ శివయ్యగార్లు మాట్లాడారు.

శ్రీమతి రుక్మిణీబాయి, శ్రీ రాజగోపాలయ్యంగార్ శ్రీ విద్యాకళ్ళగను గురించి ఉపన్యసించారు. తిరుపతి శ్రీమతి కనుబుద్ధిగారు పూర్వపు బహుమానములను, శ్రీమతి రుక్మిణీబాయి క్రీడా బహుమతులను పంచారు. విద్యార్థుల ప్రహసనాలు ప్రదర్శించారు.

అనకాపల్లి

అనకాపల్లి స్కూలుడిపి, ఉడిపి హోటల్ వర్కర్సుకు 1958-59 సంవత్సరానికి రు 800 ల బోనసు ఇచ్చారు. పనివారలు కోరకనే ఉదారంగా ఈ బోనస్సు ఇచ్చి నందుకు హోటలు యజమానులను అభినందించారు.

చందర్లపాడు

చందర్లపాడు శ్రీ వాసిరెడ్డి సోమయ్య మెమోరియల్ బోర్డు హైస్కూలు వార్షికోత్సవము 10 వ తేదీన శ్రీ యం. రాధాకృష్ణమూర్తిగారి అధ్యక్షతను జరిగింది. ప్రధానోపాధ్యాయులు శ్రీ ఎ. నారాయణశర్మగారు వార్షిక నివేదికను సమర్పించారు. శ్రీ వి. యల్. నారాయణగారు బహుమతి ప్రదానం చేశారు. రాత్రి వైద్యానికి, వినోద ప్రదర్శనలు ప్రదర్శింపబడ్డాయి.

ఉయ్యూరు

ఉయ్యూరు హిందీ ప్రేమీమండలిచే నడుపబడు హిందీ విద్యాలయ వార్షికోత్సవం తేదీ 12 వ తేదీ ఉయ్యూరు పోలిటెక్నిక్ యిన్‌స్టిట్యూట్ ఆవరణలో జరిగింది. శ్రీ సి. వి. సుబ్బరావు అధ్యక్షత వహించారు. శ్రీ వేమూరి ఆంజనేయ శర్మగారికి సన్మానం చేయబడింది. హిందీ పరీక్షల్లో పోటీలలో గెలుపొందిన బాలబాలికలకు బహుమతులిచ్చారు.

కృష్ణాజిల్లా వ్యవసాయ కార్మిక మహాసభ

తేదీలలో మార్పు

విజయవాడ, ఏప్రిల్ 21

కృష్ణాజిల్లా వ్యవసాయ కార్మికసంఘం అధ్యక్షులు శ్రీ గంజి రామారావుగారు ఇలా ప్రకటిస్తున్నారు:

కృష్ణాజిల్లా వ్యవసాయ కార్మికసంఘం 9 వ మహాసభ లోగడ నిర్ణయించిన ప్రకారం ఏప్రిల్ 30, మే 1 వ తేదీలందుగా మే నెల 6, 7 తేదీలలో గన్నవరంతాలూకా కానూరు మొదలగు గ్రామములో జరుగుతుంది. తాలూకా కార్యకర్తలు యీ లోగానే జరుపుకొనవలసినదిగా కోరుతున్నారు.

పెండ్లి కానుకలు

విజయవాడ, ఏప్రిల్ 14

తమ వివాహాల సందర్భంలో కనూకరులు కమ్యూనిస్టుపార్టీ నిధికి క్రింది విధంగా కానుక లిచ్చారు:

శ్రీ కాడెల జగన్నాథరావు (పాలకొండ తాలూకా పరాగి రాజుధర్మరాజుపేట) రు. 25 లు; శ్రీ విప్పర్తి వెంకన్న, శ్రీమతి కాంతమ్మగార్లు (రిక్షెల్లి) రు. 10 లు.

లేఖలు

స్టేటు సొసైటీ వ్యాసంపై చేనేత కాంగ్రెసు నాయకుని ఆగ్రహం

ఆర్యా,

'విశాలాంధ్ర' పత్రికలో ఆంధ్ర చేనేత సహకార సంఘంలో విచ్చలవిడిగా జరుగుతున్న అవినీతిపై ప్రత్యేక వ్యాసం ఫోటోలతో వస్తుందన్న ప్రకటన చూచి మంగళగిరి చేనేత సంఘం వారు ఈ విషయాన్ని ఒక బోర్డుపెద్ద బ్రాంచిపెద్దలవారు పెంటపాటలో కట్టినారు.

ఆబోర్డుచూచి శ్రీ గాట్లా రమణశాంతరావు, యం. యల్. సి. గారు తుండలశాంగ్రెస్ అధ్యక్షునిచే బోర్డును వూడదీయించుకొని వెళ్ళినారు. ఈ విషయం తెలిసి చేనేతసంఘ కార్యకర్త శ్రీ చిత్రా వెంకటనారాయణగారు వెళ్ళి తుండలశాంగ్రెస్ అధ్యక్షులు యింకా కొందరు శాంగ్రెస్‌వారు బజారులో నిలబడి వుంటే "మేము కట్టిన బోర్డును మీరు అవిధంగా వూడదీసుకొని వెళ్ళుటం అక్రమం. ఇది రాజకీయ నాయకులు చెయ్యకలసిన పనికాదు" అన్నారు. అందుకు తుండలశాంగ్రెస్ అధ్యక్షుడు "రమణశాంతరావుగారు బోర్డు వూడదీసుకొని రమ్మన్నారు కనుక వూడదీసుకొని వెళ్ళినాము మీ చేతనైతే చేసుకోండి" అని సమాధానం చెప్పినారు.

అందుమీదట తరోజు ఉదయం చేనేత కార్యకర్తలు కొందరు శ్రీ రమణశాంతరావుగారి దగ్గరకు వెళ్ళి, "తుండల శాంగ్రెస్ అధ్యక్షుడు, మీరు బోర్డు వూడదీయకుండానే వూడదీసినవారనుకున్నారు. కాబట్టి బోర్డు యివ్వండి" అని అడిగారు. అందుకు ఆయన పట్టరాని ఆగ్రహంతో ఏమేమో మాట్లాడి బూతులు తిట్టడం ప్రారంభించారు. అయినా కార్యకర్తలు ఓర్పుతో వెనుకకు వచ్చారు. జరుగుతున్న లోపాలను వెల్లడించినందుకు యింతగా ఆయన తూలనాడటం భరించేవారెవరు. దీనిని ప్రజలు, చేనేతవారు గర్హించాలి.

ఒక పౌరుడు,
మంగళగిరి.

'సేవక్'లకు జీతాలు పెంచాలి

ఆర్యా,

సమాజాభివృద్ధి కేంద్రాలలో పని చేస్తున్న (సేవక్) ఉద్యోగులకు చేదు చాలా అన్యాయం జరుగుతున్నది. ఈ సేవక్ ఉద్యోగులు ప్రభుత్వపు వాల్లకతరగతి సిబ్బందితో సమానంగా రేయింబవళ్ళు కష్టపడి పనిచేస్తున్నారు. పైగా ఈ సేవక్‌లు పగలు తమ డ్యూటీ నిర్వర్తించి, తిరిగి రాత్రి 8 గంటకు ఒకరు చొప్పున ఆఫీసు పైటు వాచర్ పనిచేయాలి. వీరికి ఎవిధమైన సెలవులులేవు. పండగదినాలలో కూడ పనిచేయవలసిందే. అయితే స్టానింగులో పని చేస్తున్న సేవక్ ఉద్యోగులకు వాల్లకతరగతి అని పిలవబడుతున్న జవాన్‌లకు మధ్య, జీతభత్యాల విషయంలో చాలా అన్యాయం జరుగుతున్నది. సేవకులకు జీతం రు 12 లు భత్యం రు 18 లు, మొత్తం రు 30 లు.

ఒకే రకం పని, ఒ

భారతదేశం తూర్పు సరిహద్దులో సైన్యాల అజమాయిషీ ఏర్పాటు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 20

భారతదేశం తూర్పు సరిహద్దుపై అజమాయిషీ బాధ్యత యావత్తూ సైన్యానికి అప్పగించబడిందని ప్రధాని నెహ్రూ నేడు రాజ్యసభలో వెల్లడించారు. ఈ ప్రాంతంలోని పోలీసులు కూడ సైనిక శాఖక్రింద పనిచేస్తున్నారని తెలియజేశారు.

ఎక్కడెక్కడ సైన్యాలను కాపలా ఉంచాలి; ఎక్కడి నుండి ఎక్కడకు తరలించాలి అనే విషయాలన్నీ సైనిక శాఖే చూస్తుందని కూడా తెలియజేశారు.

అంతకు ముందు రక్షణ మంత్రి శ్రీ కృష్ణమీనన్ ఒక ప్రశ్నకు సమాధానం చెప్పుతూ, గత మార్చిలో కిరింగండ్ మొదలుకొని పాకిస్తాన్ సైనికుల కాల్పులవల్ల ముగ్గురు భారతీయులు గాయపడ్డారనీ, ఎవరూ మరణించలేదని తెలియజేశారు.

పాకిస్తాన్ సైనికులు సరిహద్దు ఆవలనుండి కాల్పుల ప్రారంభిస్తే మన రక్షణ దళాలు కూడా ఎదురు కాల్పులు సాగించవలసిందిగా ప్రభుత్వం ఉత్తర్వు చేసిందని శ్రీ నెహ్రూ ఈ సందర్భంలో జోక్యం కిల్పించుకొని చెప్పారు. కాని నది కావలనుండి పాకిస్తాన్ సైన్యాలు, ఈవలనుండి భారత సైన్యాల కాల్పులు జరుపుతుంటాయి. కొన్నిసార్లు ఈ దళాలు ముందుకు తోసుకొనిరావచ్చు. వివాదగ్రస్తమైన ప్రాంతాలలో ప్రజలు వెనక్కి పంపబడడం కూడ జరుగుతోంది అని నెహ్రూ అన్నారు. పాకిస్తాన్ ప్రభుత్వానికి మనం ఆక్షేపణ తెలియజేస్తున్నాం.

కాని జవాబులు అసేకరకాలుగా ఉంటున్నవి. అలాంటి కాల్పులు జరుగలేదనికొసారి, మనపై ప్రతి ఆరోపణలు చేస్తూ మరోసారి పాకిస్తాన్ ప్రభుత్వం సమాధానాలు పంపిస్తూ వుంది." అన్నారు.

నిర్బంధంగా చిన్న మొత్తాల పొదుపు

అహమ్మదాబాద్, ఏప్రిల్ 20

చిన్న మొత్తాల పొదుపు ఉద్యమం క్రింద ప్రజలనుండి నిర్బంధంగా డబ్బు సేకరించే విషయం కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా ఆలోచిస్తున్నదని కేంద్ర ప్రణాళికా మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా నేడు పత్రికా విలేఖరులకు తెలియజేశారు.

ఇందుకు సంబంధించిన ఈ పథకాన్ని స్థూలప్రాయంగా ఆమోదించామనీ కూడా వెల్లడించారు.

ఒరిస్సా ఉప ఎన్నికలో కాంగ్రెసు ఓటమి

ఆనందపూర్, ఏప్రిల్ 20

ఆనందపురం నియోజక వర్గంనుండి ఒరిస్సా శాసనసభకు జరిగిన ఉపఎన్నికల్లో గణతంత్ర పరిషత్తు అభ్యర్థి కాంగ్రెసు అభ్యర్థిని 452 ఓట్ల తేడాతో ఓడించాడు. గణతంత్ర పరిషత్తు అభ్యర్థి శ్రీ ఉపేంద్రనాథ్ జేనాకు 16,188 ఓట్లు; కాంగ్రెసు అభ్యర్థికి 15,686 ఓట్లు వచ్చాయి. స్వతంత్ర అభ్యర్థికి 1,275 ఓట్లు పడ్డాయి.

కాంగ్రెసు ఓటమివల్ల, ఒరిస్సాలో కాంగ్రెసు మెజారిటీ మరింత తగ్గింది. స్పీకరుకాక ఒరిస్సా శాసనసభలో పార్టీల బలాబలాలివి. కాంగ్రెసు 56, కాంగ్రెసును బలపరుస్తున్న జార్ఖండ్ పార్టీ 5. గణతంత్రపరిషత్తు 47. ప్రజా సోషలిస్టు పార్టీ 11, కమ్యూనిస్టులు 8. సోషలిస్టులు 8, స్వతంత్రులు 1.

నార్వేకు రష్యా హెచ్చరిక

మాస్కో, ఏప్రిల్ 19

ఉత్తర అట్లాంటిక్ కూటమి యుద్ధస్థావరాలను ఏర్పరుచుకునేందుకు అనుమతించటం తీవ్ర పరిణామాలకు దారితీస్తుందని సోవియట్ ప్రభుత్వం, నార్వే ప్రభుత్వాన్ని హెచ్చరించింది.

పశ్చిమ జర్మనీ సైనిక వాయుకూలు గొంతెన్న కోర్కెలకు లొంగినందుకు సోవియట్ యూనియన్ నార్వే ప్రభుత్వాన్ని నిశితంగా విమర్శించింది. నార్వే ప్రభుత్వచర్య, సోవియట్ – నార్వే సంబంధాలకు పెద్దవిఘాతమనికూడా తెలియపర్చింది.

న్యూఢిల్లీ, ఏప్రిల్ 20

1959-60 సంవత్సర బడ్జెట్టులోగల అన్ని పద్దులను నేడు లోక్‌సభ ఆమోదించింది.

నాజరుకు కృశ్చేవ్ లేఖ

లండన్, ఏప్రిల్ 20

సోవియట్ యూనియన్ ప్రధాని కృశ్చేవ్, పశ్చిమ అరబ్బు రిపబ్లిక్కు అధ్యక్షుడు నాజరుకు ఒక లేఖ పంపారని కైరో రేడియో ప్రకటించింది.

ఇండోచైనా పర్యవేక్షణ సంఘ సమావేశానికై ఇండియా విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 20

లావోస్ అజమాయిషీ ఇండోచైనా రాజ్యాల పర్యవేక్షణకూ నియమితమైన అంతర్జాతీయ సంఘాన్ని సమావేశపరచవలసిందిగా ఆ సంఘంలోని ఇతర సభ్యదేశాలకు తెలియజేసినట్లు ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ నేడు రాజ్యసభలో వెల్లడించారు. లావోస్ ప్రభుత్వం జెనీవా ఒడంబడికను తిరస్కరించిన విషయం భారత ప్రభుత్వానికి తెలుసా అని ఒక సభ్యుడడిగిన ప్రశ్నకు లావోస్‌పై జరిగిన జెనీవా ఒడంబడికను గురించి లావోస్ మంత్రి చేసిన ప్రకటనను భారత ప్రభుత్వం గమనించినదని విదేశాంగ ఉపమంత్రి శ్రీమతి లక్ష్మీ మీనన్ జవాబు చెప్పింది.

పాత్రికేయుల వేతనాల కమిటీ నివేదిక

రః నెలాఖరున ప్రభుత్వానికి సమర్పణ

అహమ్మదాబాదు, ఏప్రిల్ 20

పాత్రికేయుల వేతనాలు నిర్ణయించడానికై కేంద్రప్రభుత్వం నియమించిన కమిటీ తన నెలాఖరున ప్రభుత్వానికి తన తుది నివేదికను అందజేయ నలదని ప్రణాళికా మంత్రి శ్రీ నందా నేడు పత్రికా గోష్ఠిలో వెల్లడించారు.

ప్రస్తుతం జరుగుతున్న లోక్‌సభ సమావేశం మే 8 వ తేదికి ఆఖరవుతుంది. ఈలోగానే పై కమిటీ నివేదికను కేంద్ర ప్రభుత్వం పరిశీలించి నిర్ణయాలు చేస్తుందని అన్నారు.

భూమి మార్పిళ్లకు ఇంకా గడువు కావాలట!

భూసంస్కరణల బిల్లుపై కేరళ కాంగ్రెస్‌వారి ధోరణి

తిరువనంతపురం, ఏప్రిల్ 20

భూసంస్కరణల బిల్లును శాసనసభ ఆమోదించిన తరువాతికూడా భూమి మార్పిళ్లకు యింకా గడువు యివ్వాలంటూ నేడు కేరళ శాసనసభలో కాంగ్రెస్ సభ్యురాలు శ్రీమతి లీలా దామోదరన్ అన్నారు.

భూమి గరిష్ట పరిమితిని నిర్ణయించడానికి బిల్లులో ఉన్న నిబంధనలు అశాస్త్రీయంగా ఉన్నాయని ఆమె పేర్కొన్నారు. ఆదాయాన్ని ప్రాతిపదికగా తీసుకుని గరిష్ట పరిమితి నిర్ణయించాలన్నారు. కాంగ్రెస్ పక్షం సమగ్రమైన భూసంస్కరణలకు అనుకూలమేనంటూ వాదించారు.

కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ ఆర్. కృష్ణన్ మాట్లాడుతూ బిల్లు చాలా విప్లవకరమైనదని అన్నారు. దున్నేవారికే భూమి యివ్వాలన్న బిల్లు ముఖ్యాశయాన్ని భగ్నంచేసే ఉద్దేశంతోనే ప్రతిపక్షసభ్యులు కొందరు సూచనలు చేశారన్నారు. ఆరుసంవత్సరాలుగా భూమిని చేస్తున్న కౌలుదార్లకే (వరందార్లు) కౌలు హక్కు స్థిరపరచాలన్నారు. కాంగ్రెస్‌వాదులు చేసిన సూచన ప్రకారమైతే చాలామంది కౌలుదార్లకు ఎట్టిలాభమూ ఉండదన్నారు. ఎకరాలనుబట్టి భూమి గరిష్టపరిమితి నిర్ణయించడం సరియైనదన్నారు.

రాష్ట్రాలలో వివిధప్రాంతాలలోని భూమి తిరహాలనుబట్టి గరిష్ట పరిమితి నిబంధనలను వర్తింపజేయాలనీ, ఇది ఆయా ప్రాంతాలలోని భూమి సంబంధాల తేడాలను బట్టి మారాలనీ అన్నారు. మొత్తం రాష్ట్రానికంతకూ ఒకే రకమైన నిబంధనలను వర్తింపజేయాలనడం అర్థరహితమన్నారు.

అంతకు ముందు సోషలిస్టు సభ్యుడు శ్రీ కె. చంద్రశేఖరన్ మాట్లాడుతూ పైరేటుగా జరిగే భూమి బదిలీలను, అమ్మకాలను అంతం చేయాలన్నారు. స్వాధీనం చేసుకొనే అదనపు భూమికి నష్టపరిహారం ఏకమొత్తంగా యివ్వాలన్నారు. ముఖ్యంగా చిన్నకాయ వ్యవసాయదారుల విషయంలోనైనా ఈ సూచనను అమలుజరుపాలన్నారు. ధనికులపై అధికంగా పన్నులువేసి ఈ డబ్బును రాబట్టాలన్నారు.

దలైలామా ప్రకటన పూర్తిగా అసత్యం

హాంకాంగ్, ఏప్రిల్ 20

తేజ్‌పూర్‌లో దలైలామా చేసిన ప్రకటన కేవలం తంటి సాకుతో నిండిఉందనీ, పూర్తిగా అసత్యమని ఒక రాజకీయ పరిశీలకుడు వ్యాఖ్యానించాడని, నవచైనా వార్తాసంస్థ ప్రకటించింది.

దలైలామా ప్రకటన, తేజ్‌పూర్‌లోగల భారతీయ దౌత్యకార్యాలయోద్యోగిద్వారా వెలువడింది.

టిబెట్టు ప్రజల 'స్వతంత్రాన్ని' ప్రస్తావిస్తూ ఈ ప్రకటన ప్రారంభమైంది.

18, 19 శతాబ్దాల మధ్యకాలంలో టిబెట్టులో రాజకీయ, మత విధానాలను రూపొందించినది పెకింగ్ కేంద్ర ప్రభుత్వం.

ఆధునిక చరిత్రలో, 'స్వతంత్ర టిబెట్' నినాదాన్ని మొట్టమొదటి బ్రిటిషు సామ్రాజ్యవాదులు ప్రచారంలో పెట్టారు.

చైనాపైనా ముఖ్యంగా టిబెట్టుపైనా దురాక్రమణ సాగించాలన్న దేశీయ స్వాతంత్ర్య నినాదాన్ని లేవదీయడంలో సామ్రాజ్యవాదులు ఎత్తు.

1951 లో జరిగినటిబెట్టు – చైనా ఒడంబడికలో టిబెట్టు చైనా రిపబ్లిక్కులో భాగమని స్పష్టంగా గుర్తించబడ్డది. కాని దలైలామా ప్రకటనలో ఈ విషయమై ప్రస్తావనే లేదు.

రద్దుకాబడిన స్థానిక టిబెట్టు ప్రభుత్వం, ఆ ఒడంబడికను నిర్వర్తించేయాలని పెమ్మది పెమ్మదిగా కుట్ర పన్నింది. ఆ ప్రభుత్వం మొదట కంఠాలను పురిగొల్పి అల్లరులను లేవదీసింది. చివరకు తానే బహిరంగంగా మార్చి 10 న సాయుధ తిరుగుబాటును రేపింది.

తిరుగుబాటు నణచడానికి జరిగిన యత్నాలలో కొన్ని ప్రాణాలు పోయిన మాట నిజం; కొన్ని భవనాలు పాడైన మాట నిజం; దీనికి ప్రధాన బాధ్యత అంతా, ఆ తిరుగుబాటుదార్లదే.

విశేష సంఖ్యలో లామాలు చనిపోయారనీ, మఠాలు ధ్వంసం చేయబడ్డాయనీ చేసిన ఆరోపణలు నిజం కావు.

తూత్తుకుడి అభివృద్ధికి ప్రభుత్వం ఆలోచన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 20

మూడవ ప్రణాళికలో మద్రాసు రాష్ట్రంలోని తూత్తుకుడిని పెద్ద రేవు పట్టణంగా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం ఆలోచిస్తోందని, దానిని తృతీయ ప్రణాళికలో చేర్చాలని అనుకుంటోందని రవాణా శాఖామంత్రి శ్రీ యస్. కె. పాటిల్ నేడు లోక్‌సభలో చెప్పారు.

ఢిల్లీకి పోలిస్‌మంత్రి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 20

పోలెండు విదేశ వ్యాపార మంత్రి ట్రాంప్ జిస్కీ అధికారయుతంగా ప్రభుత్వ ఆహ్వానంపై భారతదేశం వస్తున్నారు. వారిక్కడ 28 ఏప్రిల్ నుండి 3 మే వరకూ ఉంటారు.

వారు ఢిల్లీలో మూడు రోజులుంటారు. వారు కలకత్తా, మద్రాసు, బెంగుళూరు, బొంబాయి నగరాలు పర్యటిస్తారు.

యుద్ధవిరమణ శ్రేణిని పాకిస్తాన్ ఉల్లంఘించినట్లు

ఐరాస పర్యవేక్షకుని తీర్పు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 20

గత మార్చి 25న పాకిస్తాన్ సైన్యాలు యుద్ధ విరమణశ్రేణి నిబంధనలు ఉల్లంఘించాయని జమ్మూ కాశ్మీరులోని ఐరాస పరిశీలకుడు తీర్పిచ్చినట్లు ఉపవిదేశాంగమంత్రి శ్రీమతి లక్ష్మీమీనన్ రాజ్యసభలో నేడు శ్రీ వి. కె. థగీ అడిగిన ప్రశ్నకు వ్రాతమూలకమయిన సమాధానమిచ్చారు.

మార్చి 26 న జరిగిన సంఘటనలపై ఐరాస సైనిక పర్యవేక్షకుల నివేదిక ఇంకా మనకందలేదని వెల్లడించారు.

శ్రీమతి లక్ష్మీమీనన్ ఇలా అన్నారు:

"మార్చి 25, 26 న పాకిస్తాన్ సైనికులు తిత్వాల్, అజ్‌మూరు ప్రాంతాలలో మన రక్షణ దళాలపై కాల్పులు జరిపారు. మార్చి 26 న మనవైపునుండి యుద్ధ విరమణ శ్రేణివైపు వెళ్ళుతున్న ఐరాస సైనిక పర్యవేక్షకులపై మళ్లీ కాల్పులు సాగించారు. ఈ పర్యవేక్షకులు తిత్వాల్ ప్రాంతంలో పరిస్థితిని స్వయంగా పరిశీలించడానికై వెళ్ళారు. వీరివెంట ఐ. రా. ఘ. తెల్లజండావుంది. అయినప్పటికీ పాకిస్తాన్ సైనికులు కాల్పులు సాగించారు.

ఆహార ధరల స్థిరీకరణే ప్రభుత్వ లక్ష్యం

ప్రభుత్వ వ్యాపారంపై శ్రీ నందా ప్రకటన

అహమ్మదాబాద్, ఏప్రిల్ 20

ఆహార ధాన్యాల ధరలను స్థిరీకరింపచేయాలని, ఉత్పత్తిదారులకు న్యాయమైన ధర గిట్టుబాటయ్యేటట్లు చూడాలనే లక్ష్యంతోనే ప్రభుత్వం ఆహార ధాన్యాల వ్యాపారాన్ని నిర్వహించదలచుకున్నదని కేంద్ర కార్మిక మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా నేడిక్కడ పత్రికా గోష్ఠిలో చెప్పారు.

తృతీయ ప్రణాళికా వ్యయ మెంత ఉంటుందో తానేమీ ఊహాగానం చేయనన్నారు. ప్రణాళిక మొత్తం నాన్నూలో పరిశ్రమలకు ఎక్కువ మొత్తం కేటాయించడం మాత్రం న్యాయమని ఆయన అన్నారు.

సమాజ వ్యవసాయంపై శ్రీ నందా మాట్లాడుతూ ఈ పద్ధతి వలన వ్యక్తి స్వాతంత్ర్యం కుంచింపబడుతుందనే విమర్శ సరైంది కాదన్నారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో ప్రణాళికలోనే సహకార వ్యవసాయ ప్రసక్తి ఉందన్నారు. ఇప్పుడు జాతీయాభివృద్ధి దృష్ట్యా సహకార వ్యవసాయ పద్ధతిని నొక్కి చెప్పవలసిన అవసరం ఏర్పడిందనీ, ఈ పథకాన్ని బలవంతంగా ప్రవేశపెట్టే ఉద్దేశంలేదనీ అన్నారు.

గ్రామీణ ప్రాంతాల్లో మానవ శక్తిని సంపూర్ణంగా వినియోగించడానికి ఈ పథకం ఉద్దేశించబడిందన్నారు.

ఈ పథకాన్ని అమలు పరచడానికి ఇప్పుడు ప్రజల్లో అనుకూల వాతావరణం ఉంది అని శ్రీ నందా అన్నారు.

దలైలామా ప్రకటనను బ్రిటను పరిశీలిస్తోందట

లండను, ఏప్రిల్ 20

దలైలామా ప్రకటనను బ్రిటను పరిశీలిస్తోందని, బ్రిటిషు విదేశాంగ కార్యాలయంవారన్నారు. భారత ప్రభుత్వంనుండి, దలైలామా ప్రకటన తమకు చేరిందన్నారు.

జమ్మూ కాశ్మీర్‌లో జనాభా లెక్కల సేకరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 20

జమ్మూ కాశ్మీరులో 1961 లో భారతదేశంలోని ఇతర ప్రాంతాలతో పాటు జనాభా లెక్కలు సేకరించడానికి ప్రభుత్వానికి అధికారమిచ్చే బిల్లును రాజ్యసభ నేడు ఆమోదించింది.

చర్చ సందర్భంలో యీ చట్టంవల్ల భారతదేశంలో కాశ్మీరు విలీనీకరణ మరొక అడుగు ముందుకు సాగిందని పలువురు సభ్యులన్నారు.

శ్రీ పంత్ చర్చకు సమాధానమిస్తూ, భారత ప్రభుత్వం ఏది చేసినా కాశ్మీరు ప్రభుత్వ ఆమోదంతోనే చేస్తున్నదన్నారు.

రెండవ వ్యవసాయ కార్మిక విచారణ కమిటీ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 20

రెండవ వ్యవసాయ కార్మిక విచారణ కమిటీ వారి నివేదిక ఒక సంవత్సరానికాని ప్రభుత్వానికందదని రాజ్యసభలో డా. రాజబహద్దూర్ గౌడ్ అడిగిన ప్రశ్నకు డిప్యూటీ కార్మిక మంత్రి శ్రీ అలిదాలీ జవాబిచ్చారు.

కేరళలో పేదల రేగల్ సహాయానికి ప్రభుత్వంచే 21 వేలు కేటాయింపు

తిరువనంతపురం, ఏప్రిల్ 20

పేదలకు కోర్టుల్లో ఉచితంగా వకీళ్ళను నియమించేందుకు ఈ సంవత్సరంలో 21 వేలరూపాయిలను ప్రభుత్వం కేటాయించిందని–కేరళ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద ప్రశ్నోత్తర సమయంలో కేరళ శాసనసభలో చెప్పారు.

మంత్రిని రైలుటిక్కెట్టు అడగడం నేరమా?

న్యూఢిల్లీ, ఏప్రిల్ 21

ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖామంత్రి శ్రీ పట్టాభిరామారావుగారిని టిక్కెట్టుఅడిగిన ఒక రైల్వే టిక్కెట్టు కలెక్టరుపై అధికారులు క్రమశిక్షణచర్య తీసుకొనుచున్నారని కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ రాజబహదూర్ గౌడు నేడు రాజ్యసభలో వెల్లడించారు. వెంటనే మంత్రిక్షమాపణ చెప్పవలసిందిగా ఆయన రైల్వే అధికారులు ఆదేశించారని కూడ ఆయన అన్నారు.

హైద్రాబాద్ విశేషాలు

పారిశ్రామిక వివాదం

హైద్రాబాద్, ఏప్రిల్ 20

శ్రీ తంగరాజు, ఆచార్య గాంగులు భగవాన్ ఫొటోగ్రాఫర్స్ (అబీడ్ రోడ్డులు) మధ్య తలెత్తిన పారిశ్రామిక వివాదాన్ని హైద్రాబాద్ కార్మిక న్యాయస్థానం మధ్యవర్తి తీర్పుకి నివేదించారు.

సినీమా పాటల పోటీలు

మే మొదటి వారంలో తెలుగు సినీమా పాటలలో పోటీ ఏర్పరచాలని హైద్రాబాద్ లలితకళా అకాడమీ వారు నిర్ణయించారు.

పోటీలోపాల్గొన గోరేవారు – ఫైన్ ఆర్ట్స్ అకాడమీ, బాచిలర్స్ క్వార్టర్స్ బిల్డింగ్, మొజాంజాహీ మార్కెట్, హైద్రాబాద్ అడ్రసుకు వ్రాసి వివరాలు పొందవచ్చు. (వి. వి.)

హైద్రాబాద్‌లో "ప్రకాశం భవన్"

ముఖ్యమంత్రిచే ప్రారంభోత్సవం

హైద్రాబాద్, ఏప్రిల్ 21

నగరంలోని పౌరులకు సౌకర్యాలు కల్పించడంలో శ్రద్ధ తీసుకుంటున్నందుకు హైద్రాబాద్ మునిసిపల్ కార్పొరేషన్‌ను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు కొనియాడారు. ఉన్న పరిమితుల్లో కార్పొరేషన్ మంచి కృషి చేస్తోందన్నారు.

కార్పొరేషన్‌కు విరాళంగా ఇవ్వబడ్డ ప్రకాశం భవనానికి (యాకుత్‌పూర్ వద్ద) నిన్న ప్రారంభోత్సవం జరుపుతూ శ్రీ సంజీవరెడ్డి పైవిధంగా చెప్పారు.

ఈ భవనాన్ని శ్రీ గర్సం శివారెడ్డి అండ్ కన్స్‌వారు 11 లక్షల రూపాయల ఖర్చుచేసి నిర్మించారు. ఇది 'కాస్' బజారులో వుంది. భవన నిర్మాణానికి శ్రీ హన్నూ జమాన్‌గారు భూమి నిచ్చారు. కార్పొరేషన్ సభ్యులైన శ్రీ బన్సీలాల్‌గారు ఈ దానం లభించడానికి ప్రధాన కార్యకర్తలు.

ప్రారంభోత్సవానికి అధ్యక్షత వహించిన కార్పొరేషన్ మేయర్ శ్రీ కె. కృష్ణస్వామిగారు మాట్లాడుతూ శ్రీయుతులు శివారెడ్డి, హన్నూ జమాన్‌గార్లు చేసిన సహాయంతో నిర్మితమైన ఈ "ప్రకాశం భవన్" హిందూ, ముస్లిం విద్యార్థులకు చిన్నాంగా కలకాలమూ నిలవగలదన్నారు. కార్పొరేషన్‌కు ముఖ్యంగా యాకుత్‌పూర్ ప్రజలకు శ్రీ బన్సీలాల్‌గారు చేసిన సేవను మేయర్ కొనియాడారు. (వి. వి.)

కరీంనగర్ జిల్లాలో పంచాయితీ ఎన్నికలు

శ్రీ వి. బి. రాజు ప్రకటన

హైద్రాబాద్, ఏప్రిల్ 21

కరీంనగర్ జిల్లాలోని పంచాయితీ ఎన్నికలకు దాఖలు చేయబడ్డ నామినేషన్లలో నూటికి 50 మంది అభ్యర్థులు పోటీలేకుండా ఎన్నికైనారని, పోటీలేకుండా ఎన్నికైనవారిలో 75 శాతం కాంగ్రెసు అభ్యర్థులేనని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి శ్రీ వి. బి. రాజు నిన్న నిక్కడ తెలిపారు. ఈరోజున నిన్న కరీంనగర్ నియోజకవర్గంలో పర్యటించి యిక్కడికి వచ్చారు.

కరీంనగర్ జిల్లాలో మొత్తం 500 పంచాయితీలున్నాయి. (వి. వి.)

తృతీయ ప్రణాళికలో ఆహారోత్పత్తి పెంచాలి

ఘోర్డు నిపుణుల సంఘంవారి నివేదిక

న్యూఢిల్లీ, ఏప్రిల్ 20

తృతీయ ప్రణాళికలో 11 కోట్ల టన్నుల ఆహార ధాన్యాల ఉత్పత్తి జరగాలని 'ఫోర్డు' సంస్థకు చెందిన పద్నాలుగుమంది సభ్యులుగల నిపుణుల బృందం ఒక నివేదికలో సూచించింది.

ఈ బృందంలో అమెరికా వ్యవసాయశాస్త్ర నిపుణులున్నారు. వీరు భారత ప్రభుత్వ వ్యవసాయశాఖ, సమాజాభివృద్ధిశాఖల ఆహ్వానంపై ఈ సంవత్సరం జనవరిలో భారతదేశానికి వచ్చారు. ఆహారసమస్యను భారతదేశం ఎలా పరిష్కరించుకుంటుందన్న విషయమై పలుప్రతిపాదనలు చేయవలసిందిగా వీరిని కోరారు. నిపుణులబృందం దేశంలో పది వారాలపాటు పర్యటించి రెండు వారాల క్రితమే స్వదేశం కెళ్ళిపోయింది. వీరితమముందు ప్రధాని నెహ్రూను, ఆహారమంత్రిని, ప్రణాళికా సంఘ సభ్యుణ్ణి కలుసుకుని సంభాషించారు. నిపుణులు సమర్పించిన నివేదిక 260 పేజీలుంది.

ఆ నివేదికలో యీ క్రింది ప్రధానాంశాలున్నాయి: భారతదేశ జనాభా త్వరితగతిని పెరిగిపోతుంది. తృతీయప్రణాళికానాటికి దేశజనాభా 45 కోట్లకు చేరుకుంటుందిఅని అంచనా. అప్పుడు అదనపు జనాభాను పోషించడానికి 11 కోట్ల టన్నుల ఆహార అవసరం.

ఉత్పత్తి అభివృద్ధికి నిపుణుల బృందం ఈ క్రింది సూచనలు చేసింది.

1. ఆహారోత్పత్తికి, గ్రామీణ నిరుద్యోగ నిర్మూలనకు పబ్లిక్ వర్క్సు పథకం.

2. ఎరువులు, కంపోస్టు, ఆకు, అలం మున్నగు ఎరువుల్ని బాగా వాడడం.

3. ఇరిగేషన్, మురుగునీటి పారుదల పథకాల్ని గట్టిగా అమలు జరపాలి. అందుచేత తృతీయ ప్రణాళికలో నీటి సౌకర్యాల్ని పూర్తిగా వినియోగించుకునేందుకు సాగుదార్లకు సాంకేతిక సహాయానికి తగినంత ధనాన్ని కేటాయించాలి.

4. ఉన్న భూమిలోనే ఎక్కువ పంటల్ని, అనేకకాలపంటల్ని పండించడానికి అనువైన కొన్ని పంటలను, క్రమశిక్షణల్ని ఎంచుకోవాలి.

5. కొలరక్షణకు హామీ యివ్వాలి.

తద్వారా ఆహారోత్పత్తికి తగినంతగా దోహదమిస్తుంది. కమతాల పరిమితి, తదితర భూసంస్కరణల సమస్యలను సాధ్యమైనంత త్వరలో పరిష్కరించాలి.

6. సహకార సంఘాలద్వారా త్వరలోనే రైతులకు పెద్దమొత్తాలలో ఆర్థిక సహాయానికి తగు ఏర్పాట్లు చేయాలి.

పంచాయితీ ఎన్నికలు

(1 వ పేజీ తరువాయి)

పోతే అల్లాపురం, బాగపల్లి, వెంకటాయపాలెం పంచాయితీలలో ఒక్కొక్క సీటుతప్ప మిగతా అయిదు స్థానాలకు కమ్యూనిస్టు సభ్యులే పోటీ లేకుండా ఎన్నికైనారు. ఇంకా ఎన్నిక జరగాల్సిన మూడు స్థానాలకు కాంగ్రెసు అభ్యర్థులు పోటీగా నిలబడ్డారు.

ఇప్లాపురం పంచాయితీలోని ఆరు స్థానాల్లోనూ మూడు స్థానాలకు కమ్యూనిస్టులు పోటీలేకుండా ఎన్నికైనారు. మిగిలిన మూడు స్థానాల్లోనూ కాంగ్రెసు అభ్యర్థులే పోటీ చేస్తున్నారు.

ఏప్రిల్ 24 వ తేదీన జరిగే 18 పంచాయితీలలో నామినేషన్లు దాఖలవుతున్నాయి. ఈ 18 పంచాయితీలకు కమ్యూనిస్టుపార్టీ నామినేషన్లను దాఖలుచేయాలని నిర్ణయించుకుంది.

కండచక్కెర

(1 వ పేజీ తరువాయి)

త్పత్తికాయితే 81 లక్షలు తగ్గుతుంది.

యంత్రి సహాయంతో కండచక్కెర తియారైతేనే కండచక్కెరపై అదనపు పన్ను విధించాలని, లేనిచో విధించరాదని ప్రభుత్వం నిర్ణయించింది.

చిన్న చిన్న యంత్రాగారాల ఉత్పత్తి పెంచే దశపతిపై ఎక్సైజు పన్ను విధించే పద్ధతిలో కొన్ని మార్పులు చేశాము. ఆర్థ్ సిబ్బాపై ఎక్సైజు పన్నుల విధింపులో కొన్ని మార్పులు చేశాము? వీటన్నిటి ఫలితంగా కూడా ప్రభుత్వ ఆదాయం 48 లక్షలు తగ్గుతుంది.

ప్రత్యక్ష పన్నులలో మార్పు లేదు

ఇక ప్రత్యక్ష పన్నులను తగ్గించడం సాధ్యం కాదు. వీటన్ని అర్థకంగా అభివృద్ధి చేయాలని మనం పూనుకొన్న ప్రస్తుత పరిస్థితిలో ప్రభుత్వానికి కల ప్రధానమైన ఆదాయాన్ని మనం ఏమాత్రమూ తగ్గించుకోలేము."

శోభనుకూర్చే పంచెలు...

శ్రీ రామ్ మిల్స్ వారు తియారు చేయు పంచెలు ఒకటోరకమైనవి అవి యీ క్రింది రకములలో దొరకుతున్నాయి

- వెల్‌వెట్
- సచ్చా నీలమ్
- ప్రైమ్ మినిస్టర్
- మాధురి హవా
- రాజేష్

శ్రీ రామ్ మిల్స్ లిమిటెడ్
ఫెర్గుసన్ రోడ్
బొంబాయి 13



ప్రకటన

వాదులు అండ్ 11 to 19 ప్రతివాదులు తెలాలూరు ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని గురించి పర్మనెంటు యిన్‌జన్క్షన్ దావా తెచ్చు చూ 1 to 10 ప్రతివాదులమీద స్వయముగానూ తె నాలితాలూరా పాతబొమ్మవానిపాలెం గ్రామస్థులందరికి రిప్రజెంటేటివ్స్‌గాను పార్టీలుగా చేర్చి ఈ దావాలో సి. పి. సి. 1 ఆ 8 రూలు ప్రకారం పర్మిషన్ యివ్వించమని వి. ఎ. 1024/59 న పిటీషన్ కూడా దాఖలు కాబడినది. సదరు పిటీషన్ పైన నోటీసు పబ్లికేషన్ నిమిత్తం ది 28-6-59 తేదీకి వాయిదా చేయబడినదిగాన అందుమీద ఆక్షేపణలు గలవారు సదరు తేదీ పగలు 10 గంటలకు సబ్‌కోర్టువారి యెదుట హాజరయి తెల్పుకోవలసినది.

మరిన్ని సి. పి. సి. 39, ఆ 1 రూలు ప్రకారం 1 to 10 ప్రతివాదులమీద స్వయముగానూ పాతబొమ్మవానిపాలెం గ్రామస్థులందరికి రిప్రజెంటేటివ్ హోదాగానూ టెంపరరీ యిన్‌జన్క్షన్ యిప్పించమని కోరుచూ ఎ. 1027/59 పిటీషన్ దాఖలు చేయగా ది 20-4-59 తేదీన టెంపరరీ యిన్‌జన్క్షన్ వుత్తర్వులిచ్చుట చేయిస్తూనోటీసు నిమిత్తం ది 28-6-59 తేదీకి వాయిదా పడినదిగాన సదరు తేదీ పగలు 10 గంటలకు సబ్‌కోర్టువారి యెదుట ఆక్షేపణలు తెలుపుకోవలసినది.

మరిన్ని సి. పి. సి. 36 ఆఖరు ప్రకారము దావాఆస్తికి కమీషనరును అప్పాయింటు చేయించమని కోరుచూ S. A. 1026/59 న పిటీషన్ దాఖలు కాబడి, సదరు పిటీషన్ పైన నోటీసు నిమిత్తం ది 25-4-59 న తేదీకి వాయిదా పడినదిగాన, ఆక్షేపణలు గల వారు సదరు తేదీ పగలు 10 గంటలకు పయి కోర్టువారి యెదుట హాజరయి తెలుపుకోవలసినది.

దినిశాలూరా పాఠశాలం.

వి. బి. యస్. యన్. ప్రసాదరావు, వాదుల తరపు అడ్వకేటు.

సంపాదకవర్గం: [illegible]